మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 14.06.2026 | సంపుటి : 01 | సంచిక : 159 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 14.06.2026 | Volume : 01 | Issue : 159 | Pages : 12 | Cost : 2/- |







# రెయిన్ అలర్ట్

## హైదరాబాద్‌లో భారీ వర్షం -పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం

### అధికారులను అప్రమత్తం చేసిన సిఎం రేవంత్

### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం

**హైదరాబాద్,జూన్13**

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి **మిగతాది 2లో...**





# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

### గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ

### మంత్రులతో కలసి శంకుస్థాపన చేసిన భట్టి



**మంచిర్యాల,జూన్13**

కేవలం దైవభక్తి కోసమే కాకుండా, సమాజంలో మార్పు కోసం విద్యకు , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ప్రసిద్ధ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా

# నా మీద కోపం నేతన్నల మీద చూపొద్దు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్.. కార్యకర్తలకు దిశానిర్దేశం

### సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం

### తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

### ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు



**హైదరాబాద్,జూన్13**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహా**మిగతాది 2లో...**

# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

### విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,జూన్13**

భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో **మిగతాది 2లో...**

# స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

### 15న తెరుచుకోనున్న పాఠశాలలు

### వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ



2లో.

# అసోంలో కుప్పకూలిన వైమానికదళ విమానం

### ఐదురుగు వైమానికి సిబ్బంది మృతి?

**గౌహతి,జూన్13**

అస్సాంలోని జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 రవాణా విమానం ఎయిర్‌బేస్ లోపల ల్యాండ్ అవుతుండగా, మంటలు చెలరేగడంతో కూలిపోయింది. ఈ ఘటనలో వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారులు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన కో-పైలట్‌కు ఆసుపత్రిలో **మిగతాది 2లో...**



# కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్



### జూన్ 30న బాధ్యతల స్వీకరణ

### ఉపేంద్ర ద్వివేది అదే రోజు రిటైర్

### సైన్యం ఆధునికీకరణలో కీలక పాత్ర

**న్యూఢిల్లీ,జూన్13**

భారత సైన్యానికి కొత్త ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జూన్ 30న కొత్త ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.**మిగతాది 2లో...**

# వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

### కేంద్రానికి లేఖ రాస్తామన్న మంత్రి సీతక్క

### పథకం అమలుపై అధికారులతో సమీక్షించిన మంత్రి



**హైదరాబాద్,జూన్13**

కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మీ, జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతో**మిగతాది 2లో...**



# బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

### ఎలాంటి కేసు లేకున్నా నామినేషన్ తిరస్కరణ

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శ

**హైదరాబాద్,జూన్13**

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో **మిగతాది 2లో...**




# వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

(మొదటి పేజి తరువాయి)

ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కశనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంబిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హామీ ద్వారా చేపడుతామని తెలిపారు. పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో పంట సీజన్ 60 రోజులు కూడా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలుపెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు. ప్రస్తుత ఉపాధి హామీ విధానం నుంచి నూతన విధానంలోకి ఒక్కసారిగా మారడం కష్టమని చెప్పారు. అందుకే ఆయా రాష్ట్రాలకు కాస్త వెసులుబాటు ఇచ్చేలా నూతన చట్ట అమలును వాయిదా వేయాలని సూచించారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో వీబీజీ రాంజీని అమలు చేయాల్సి వస్తే.. ఉపాధి కూలీలకు ఏలాంటి నష్టం లేకుండా తాము చూస్తామని అన్నారు. అందుకనుగుణంగా జరిగే నష్టాన్ని రాష్ట్రం తరుపున భర్తీ చేసేందుకు ముసాయిదా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో చర్చించిన తర్వాత నూతనపథకం అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రెండేళ్లలో ఆరోగ్యశాఖలో గణనీయమైన ప్రగతి

(మొదటి పేజి తరువాయి)

మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారన్నారు. ఓపీ సేవల నుంచి వైద్య సేవల వరకు అన్నింటిలో సరికొత్త మార్పులు తెచ్చామని తెలిపారు. ఎవరు ఆస్పత్రికి వచ్చినా ఆ రికార్డును డిజిటల్ చేశామన్నారు. రెండేళ్లలో హెల్త్ సెక్టార్‌లో గణనీయమైన మార్పులు తెచ్చామని మంత్రి తెలిపారు. ప్రజలు ఈ సేవల ద్వారా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గొప్పగా చెబుతున్నామన్నారు. ఇందుకు సహకారం అందజేసిన అధికారులందిరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆరోగ్య శాఖలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు పని చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రజల్లో సంతృప్తికరమైన వాతావరణం నెలకొల్పామన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. తమకు అన్ని విధాలా సహకారం అందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో బాధ్యతతో మెలిగే ప్రతిపక్షం లేదని.. గత ఐదేళ్ల కాలంలో జగన్ ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల తాము చాలా సమర్థనీయంగా పని చేశామన్నారు. తమకు ఛాలెంజింగ్ పని అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని అన్నారు.్గ ÷ళిడు ఆరోగ్య శాఖలో అనేక సంస్కరణలను సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. రియాక్టివ్, క్యూరేటివ్ స్థాయి నుంచి ప్రిడిక్టివ్ విధానాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి 45 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ముందుగానే వారి సమస్యలను గుర్తించి అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. టెలిమెడిసిన్ ద్వారా ప్రజలకు ఉన్న సందేహాలను వైద్యుల ద్వారా సమాధానాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. మీడియా కూడా తమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఎక్కడా ఎటువంటి సమస్య ఉన్నా... తమ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యేలా చేశారన్నారు.

----------------

# స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

**15న తెరుచుకోనున్న పాఠశాలలు**

**వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ**

**హైదరాబాద్,జూన్13**

ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేరొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్‌నెస్‌పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు. స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్‌లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండా లని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటి స్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదా లు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రెయిన్ అలర్ట్



(మొదటి పేజి తరువాయి)

ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ, డీజీపీ, స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ విచారణకు ఎంపి హాజరు

## బిఆర్ఎస్ నీచంగా వ్యవహరించిందన్న అనిల్ కుమార్ యాదవ్

**హైదరాబాద్,జూన్13**



తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతమైంది. ఇందులో భాగంగా శనివారం కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌ను ప్రత్యేక విచారణ బృందం సిట్ సుదీర్ఘంగా విచారించింది. జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయంలో దాదాపు అరగంట పాటు ఈ విచారణ కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో అనిల్ కుమార్ యాదవ్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు గుర్తించిన పోలీసులు, ఇందుకు సంబంధించిన కొన్ని సాంకేతిక ఆధారాలను ఆయన ముందు ఉంచి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. ఏ ఏ రోజుల్లో, ఏ సమయాల్లో ఫోన్ కాల్స్ ట్యాప్ చేశారనే వివరాలను అధికారులు ఆయనకు వివరించినట్లు తెలిసింది. ఇదే కేసులో అనిల్ కుమార్ యాదవ్ తండ్రి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు సిట్ నిర్ధారించింది. అయితే, ఆయన వయోభారం, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా నేరుగా వారి ఇంటికే వెళ్లి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. సిట్ విచారణ అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ పార్టీ అత్యంత నీచ రాజకీయాలకు పాల్పడింది. నా ఫోన్ ట్యాప్ అయినట్లు పోలీసులు గుర్తించి నన్ను విచారణకు పిలిచారు. ఏ రోజు, ఏ టైమ్‌కు ట్యాపింగ్ జరిగిందో కొన్ని కీలక ఆధారాలను నా ముందు ఉంచి వివరాలు అడిగారు. అప్పట్లో మా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల ప్రకారం మేము పార్టీ కార్యక్రమాలను ఆర్గనైజ్ చేసేవాళ్లం. అయితే, మేము ఏదైనా కార్యక్రమం తలపెట్టి ఇంటోంచి గడప దాటకముందే మా ఇంటి ముందు పోలీసులు వాలిపోయేవారు. మాకు అప్పట్లో అస్సలు అర్థం కాలేదు.. మేము ఎ÷-లాన్ చేసుకున్న విషయాలు పోలీసులకు ఎలా తెలుస్తున్నాయా అని ఆశ్చర్యపోయేవాళ్లం. ఇప్పుడు సిట్ ఆధారాలు చూపిస్తుంటే అసలు విషయం అర్థమైంది'. అని అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు. తనతో పాటు తన తండ్రి అంజన్ కుమార్ యాదవ్ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని అనిల్ కుమార్ మండిపడ్డారు. ఆయన స్టేట్‌మెంట్ తీసుకోవడానికి అధికారులు ఇంటికి వస్తామని చెప్పారని ఆయన వెల్లడించారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులు ఎంతటివారైనా సరే చట్టపరంగా శిక్ష అనుభవించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

# కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

(మొదటి పేజి తరువాయి)

ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అదే రోజు పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ధీరజ్ సేథ్ భారత సైన్యానికి తదుపరి అధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సేథ్ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందారు. 1986 డిసెంబర్‌లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో అధికారిగా సైన్యంలో చేరారు. దాదాపు 40 ఏళ్లకు పైగా సాగిన సైనిక జీవితంలో కీలక బాధ్యతలు నిర్వహించారు.ఎడారి ప్రాంతాల్లో ఆర్మర్డ్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించిన ధీరజ్ సేథ్, పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో ఆర్మ్‌డ్ బ్రిగేడ్‌కు కమాండర్‌గా పనిచేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పర్యవేక్షించే దళాలకు కూడా నాయకత్వం అందించారు. లెఫ్టినెంట్ జనరల్ హోదాలో భారత సైన్యంలో అత్యంత కీలకమైన స్ట్రైక్ ఫార్మేషన్లలో ఒకటైన సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. ఢిల్లీ ప్రాంత జనరల్ ఆఫీసర్ ఇన్ కమాండింగ్‌గా కూడా పనిచేశారు. ఈ సమయంలో దేశీయ, అంతర్జాతీయ సైనిక కార్యక్రమాల సమన్వయం బాధ్యతలు నిర్వర్తించారు.సైన్యాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ధీరజ్ సేథ్ కీలక పాత్ర పోషించారు. సైనిక సామర్థ్యాల పెంపు, భవిష్యత్ వ్యూహాల రూపకల్పన, దళాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాల్లో ఆయన సేవలు విశేష గుర్తింపు పొందాయి. ధీరజ్ సేథ్ హయ్యర్ కమాండ్ కోర్స్, నేషనల్ డిఫెన్స్ కాలేజ్‌లో ఉన్నత శిక్షణ పొందారు. ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో నిర్వహించే ప్రతిష్ఠాత్మక కమాండ్ అండ్ స్టాఫ్ కోర్స్‌లో కూడా పాల్గొన్నారు. సమకాలీన సైనిక వ్యూహాలపై ఆయనకు విస్తృత అవగాహన ఉందని అధికారులు చెబుతున్నారు.

# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

(మొదటి పేజి తరువాయి)

బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

# బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

(మొదటి పేజి తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని బిజెపి కుట్రకు పూనుకున్నదని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు.మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## అసోంలో కుప్పకూలిన వైమానికదళ విమానం

(మొదటి పేజి తరువాయి)

చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఏఎన్-32 జెట్ దృఢమైన, రెండు ఇంజన్లు గల టర్బోప్రాప్ సైనిక రవాణా విమానం. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా దీనిని రూపొందించారు. ఇది ఎత్తైన ప్రదేశాలలోని ఎయిర్‌ఫీల్డ్‌లలో, వేడి ఉష్ణమండల వాతావరణాల్లోనూ సమర్థంగా పనిచేస్తుంది. 7.5 టన్నుల సరకును, 50 మంది ప్రయాణికులను, 42 మంది పారాట్రూపర్‌లను రవాణా చేయగలదు. ప్రకృతి విపత్తుల సమయంలో మారుమూల ప్రాంతాలలో సామగ్రిని జారవిడవడానికి ఈ విమానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజి తరువాయి)

భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నతమైన మార్పులు తీసుకురావచ్చని తాము గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట ఇచ్చిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈ రోజు భూమి పూజ చేసుకోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ. 70 కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 2,216 కోట్లతో వివిధ దేవాలయాలను అభివృద్ధి చేసిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇటీవల సరస్వతీ పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, అలాగే రాబోయే గోదావరి పుష్కరాల కోసం కూడా రూ. 802 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు దైవభక్తి కోసం నిధులు ఇస్తూనే, మరోవైపు అన్నదాతలను ఆదుకునేందుకు రూ. 74 కోట్ల వ్యయంతో 'గూడెం లిఫ్ట్ ఇరిగేషన్' పనులను కూడా చేపడుతున్నామని, దీనివల్ల స్థానిక రైతులకు సాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

# నా మీద కోపం నేతన్నల మీద చూపొద్దు

(మొదటి పేజి తరువాయి)

పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రొజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సింగరేణిలో బొగ్గు మాయంపై విచారణ

## సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్,జూన్13** సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సింగరేణిలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి నుంచి దాదాపు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి. భద్రతను కఠినతరం చేయాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ. 51,500 కోట్లకు పైగా బకాయి పడి ఉంది. దీంతో సంస్థపై ఆర్థిక ఒత్తిడి నెలకొంది. సంస్థలో సేఫ్‌గార్డ్స్, ఇంటర్నల్ కంట్రోల్ సిస్టమ్ పనితీరును సమీక్షించాలి. సింగరేణి సామర్థ్యం, పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయాలని లేఖలో పేర్కొన్నారు. 40 వేల మందికి పైగా ఉన్న సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమంతోపాటు సంస్థ భవిష్యత్తును కాపాడటం మన అందరి బాధ్యత అని చెప్పారు.

# ఘనంగా మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

**గరిడేపల్లి, ప్రజావాణి జూన్ 13:** మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను గరిడేపల్లి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడియం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, బడుగుల లింగయ్య యాదవ్ సామాజిక న్యాయం, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకుంటు



న్నారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు చోటుచేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బడుగుల లింగయ్య యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్‌ను పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రధాని సైదులు, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, పెండెం ధనయ్య హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులు పెండెం వెంకట రాములు, షేక్ రాజమహమ్మద్, బండ్ల గోపాల్, మామిడి కాశి అంజయ్య, పెండెం వినోద్, పెండెం శంకర్, పెండెం శ్రీను, రెబ్బ శివ, ఆదం, పిట్ట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో ఉత్సాహంగా మన బడి మన బాధ్యత

- బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి

**జమ్మికుంట జూన్ 13 (ప్రజావాణి)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సేవా సుపరిపాలన పూర్తి అయిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మన బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోని తరగతి గదులు పాఠశాల యొక్క ప్రాంగణం పరిశుభ్ర శుభ్రపరచడం జరిగింది ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు




సహకారం అందించాలని నాయకులుకు కార్యకర్తలకు పిలుపునిచ్చారుప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు అలాగే గత విద్యా సంవత్సరంలో నిర్వహించినట్లుగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పదవ తరగతి విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్లమెంట్ మొత్తం ఒకే రోజు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవా భావం సుపరిపాలన స్ఫూర్తితో సమాజ హిత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాసరెడ్డి బండి సాంబరాజు బచ్చల రాజమహేందర్ కంచం రాజయ్య మట్ట అరవింద్ రెడ్డి మాడిజోడి రవి సామాను రామారావు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణాదారులపై ట్రాక్టర్లపై పోలీసుల ఉక్కుపాదం

- విలాసాగర్ గ్రామంలో మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత
- వాహనాలను సీజ్ చేసి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు
- సిబ్బందిని అభినందించిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్

**జమ్మికుంట జూన్ 13 (ప్రజావాణి)** జమ్మికుంట మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాదారులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు శనివారం జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారువివరాల్లోకి వెళ్తే విలాసాగర్ పరిసర ప్రాంతాల నుండి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి గ్రామంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇసుక లోడుతో



వెళ్తున్న మూడు ట్రాక్టర్లను పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారువాటికి సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో మూడు వాహనాలను తక్షణమే స్వాధీనం చేసుకున్నారుసమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొనిస్వయంగా ట్రాక్టర్లను నడుపుకుంటూ పోలీస్ స్టేషన్‌కు తరలించారుఈ మేరకు వాహనాలను సీజ్ చేసి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారుఅక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండల పరిధిలో ప్రభుత్వ సహజ వనరులను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక, ఇతర మైనింగ్ రవాణాకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వాహనాలను సీజ్ చేస్తామని సిఐ రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.

# జనావాసాల మధ్య కోళ్ల ఫారం

- దుర్గంధంతో ప్రజల ఇబ్బందులు

**మంథని నియోజకవర్గం, జూన్ 13, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి 5వ వార్డులో దళితవాడ జనావాసాల మధ్య నిర్వహిస్తున్న కోళ్ల ఫారం కారణంగా సమీప నివాస గృహాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోళ్ల ఫారం నుంచి వెలువడుతున్న దుర్వాసనతో రోజువారీ జీవనం దుర్భరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు కోళ్ల ఫారం యజమానుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జనావాసాల మధ్య కోళ్ల ఫారం నిర్వహించడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని పేర్కొంటూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కోళ్ల



ఫారాన్ని ఇతర ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని గంగాపురి ఐదవ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

కోళ్ల ఫారం నిర్వహించవద్దని చెప్పినా వినడం లేదు: స్థానిక యువకులు.

కోళ్ల ఫారం ఇండ్ల సమీపంలో ఉండడంతో కోళ్ల పెంట నుంచి



దుర్భరమైన దుర్వాసన వస్తున్నది. దుర్గంధం వల్ల పిల్లలు, వృద్ధుల ఆరోగ్యం దెబ్బతిని ఆసుపత్రి పాలయ్యే అవకాశం ఉన్నది. దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతున్నది. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కోళ్లఫారాన్ని తక్షణమే ఇక్కడ నుండి తరలించాలని కోరుతున్నాము.

## మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 16 వ వార్డ్ లో ప్రభుత్వ పాఠశాలలోమనబడి మన బాధ్యతకార్యక్రమం

- 16వవార్డుబిజెపి నాయకులు





**జమ్మికుంట జూన్ 13 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 16 వ వార్డ్ లో ప్రభుత్వ పాఠశాలలో 12 సంవత్సరాల మోడీ సుపరిపాలనలో సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.సూచనతో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశం మేరకు జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకని రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పల్లపు రవి శనిగరపు రవి లోకిని రాజేష్ పుల్లూరి ప్రశాంత్ నాగుల కుమారు కుర్ర రవి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ ఆదివరాయ స్వామి సన్నిధిలో అన్నదానం



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 13.** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామి క్షేత్రంలో పెద్ద పల్లి ట్రాఫిక్ ఎస్ఐ సహదేవ్ సింగ్ అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా స్వామి వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారి వద్ద అభిషేకం నిర్వహించారు. అనంతరం సింగ్ సహదేవ్ తో పాటు కుటుంబ సభ్యులను ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, బొజ్జ సతీష్,భూస శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్,లు సింగ్ సహదేవుకు స్వామివారి ప్రతిమను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోల్ దాసరి సది,చింతపండు మధు,ఎలా బోయిన రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో విషాదం.. డబుల్ బెడ్‌రూమ్ భవనం పై నుంచి దూకి నిండు గర్భిణి ఆత్మహత్య



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :13 ప్రతినిధి** జహీరాబాద్, జూన్ 13: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హోతి(కే) గ్రామంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. నిండు గర్భిణి అయిన పూజ (24) కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికుల వివరాల ప్రకారం, హోతి(కే) గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ నివాస సముదాయంలో నివసిస్తున్న పూజకు కొంతకాలంగా కుటుంబ సమస్యలు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె రెండు అంతస్తుల భవనం పైకి వెళ్లి అక్కడి నుంచి కిందకు దూకినట్లు తెలిసింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే ఆమెను రక్షించి చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆసుపత్రికి చేరుకునేలోపే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గర్భిణి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణమా? లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ కేసుకు సంబంధించి మృతురాలి భర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. పోస్టుమార్టం నివేదికతో పాటు కుటుంబ సభ్యుల వాంగ్మూలాల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనతో హోతి(కే) గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. గర్భిణి ప్రాణాలు కోల్పోవడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

## ఈ నెల 14వ తేదీ ఆదివారం తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనానికి





**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :13 ప్రతినిధి**
తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TYJF) సంగారెడ్డి జిల్లా బృందం TPPC ఉపాధ్యక్షులు తోపాజి అంతకిషన్ సీనియర్ జర్నలిస్ట్ మంజీరా న్యూస్ ఛానల్ శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ ఆదివారం నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో (TYJF ) తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జగత్ కృష్ణ TG స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ౦ లక్ష్మణ్ సంగారెడ్డి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ అశోక్ సంగారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామగల్ల నరేష్ తదితరులు పాలుగోన్నారు

# పుల్కల్ మండల కేంద్రంలో దొంగల బీజస్వం

- పట్టించుకోని సంబంధిత అధికారులు. పోలీసులు
- అట్టి దొంగలను పట్టించుకోవడంలో పుల్కల్ పోలీసులు విఫలం
- ఫిర్యాదు చేసిన పట్టించుకొని పుల్కల్ పోలీసులు



**ప్రజావాణి జూన్ 13** పుల్కల్ మండలం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో కథ కొన్ని నెలల నుండి మండల కేంద్రంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బైకుల నుండి పెట్రోల్ తీయడమే కాకుండా పలు ద్విచక్ర వాహనాలను పెట్రోల్ పోసి తగపెట్టిన సంఘటనలో ఎన్నో ఉన్నాయి అయినా కూడా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇలాంటి క్రైమ్ విషయంలో పుల్కల్ పోలీసులకు ఏమాత్రం తమకు చిత్త శుద్ధి ఇప్పుడు వరకు అట్టి కేసులను ఎందుకు చేదించడం లేదని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పుల్కల్ పోలీసులు తమ విధి నిర్వహణలో ఉండి సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు అసలు రక్షక బటుల లేక భక్షక బా టుల అని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా స్థానిక పోలీసులు స్పందించి ఇకనుండి ఏ గ్రామంలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పుల్కల్ పోలీసులు ప్రత్యేక చెరువ తీసుకొని సామాన్య ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలని పలు గ్రామస్తులు కోరుతున్నారు

# బంగారు మరియు వెండి వస్తువుల సమర్పణ



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 13 (ప్రజావాణి )** ఈ రోజు (13.06.2026) కాకినాడ జిల్లా, పెద్దాపురానికి చెందిన శ్రీ లలితా ఎంటర్ ప్రైజెస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ మట్టే శ్రీనివాస్, విద్యుల్లత దంపతులు శ్రీ స్వామిఅమ్మవార్లకు పలు వెండి వస్తువులను, బంగారు అభరణాలను సమర్పించారు. బంగారు నామాలు మరియు చంద్రవంక కలిగిన వెండి జటాజూటం, పలు వెండి పూజావస్తువులు మరియు బంగారు రుద్రాక్షమాల, మంగళసూత్రాలను వీరు సమర్పించడం జరిగింది. కాగా సమర్పించబడిన మొత్తం వెండి వస్తువుల బరువు 42 కేజీల 516 గ్రాములు కాగా, బంగారు అభరణాల బరువు 73 గ్రాముల 500 మిల్లీ గ్రాములు. వీటి విలువ సుమారు కోటి రూపాయల దాకా ఉంటుందని దాతలు తెలియజేశారు. ఈ బంగారు అభరణాలు మరియు వెండివస్తువులను దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ఆలా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ మట్టే శ్రీనివాస్ కుటుంబసభ్యులైన రోహన్, రాకేష్ సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ డైరెక్టర్ మరియు ఆదిత్యకృష్ణ తదితరులు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుగారికి అందజేయడం జరిగింది. కార్యక్రమములో స్వామివార్ల ప్రధానార్చకులు వీరయ్యస్వామి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు విజయకుమార్ స్వామి, సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు, అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజిరవి, ధర్మప్రచార పర్యవేక్షకులు నాగేశ్వరరావు, అమ్మవారి ఆలయ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, ముఖ్యభద్రతా అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.
అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# లక్డారం దళిత రైతులకు న్యాయం చేయాలి: మెట్టు శ్రీధర్





**పటాన్చెరు,జూన్13 (ప్రజావాణి)** :సంగారెడ్డి జిల్లా లక్డారం గ్రామ పరిధిలోని సర్వే నెం.498లో గల 21 ఎకరాల 31 గుంటల అస్సైన్డ్ భూమిని దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న దళిత రైతులకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు న్యాయం చేయాలని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం బాధిత రైతులతో కలిసి భూములను సందర్శించిన ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా పేద దళిత రైతులు ఈ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సంక్షేమం కోసం అవసరమే అయినప్పటికీ, వాటి అమలులో పేద రైతుల జీవనోపాధికి భంగం కలగకుండా ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు.ఎస్టీపీ (Sewage Treatment Plan) వంటి ప్రజాప్రయోజన ప్రాజెక్టులను తాము వ్యతిరేకించడం లేదని, అయితే భూములు కోల్పోతున్న రైతులకు చట్టబద్ధంగా న్యాయం చేయడంతో పాటు తగిన పరిహారం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు బాధిత రైతుల పరిస్థితిని పునఃసమీక్షించి, వారితో చర్చలు జరిపి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతుల హక్కులు, జీవనాధార పరిరక్షణ కోసం తెలంగాణ యువజన సంఘాల సమితి మరియు నవభారత్ నిర్మాణ్ యువసేన ఎల్లప్పుడూ వారి పక్షాన నిలుస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, వీరేశం, నాగరాజు, స్థానిక నాయకులు, బాధిత రైతులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న LHPS నాయకులు భూక్యా ప్రసాద్ నాయక్..

- పరామర్శించిన ఉప్పుసాక గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖఅధ్యక్షులు ధరావత్. రామకృష్ణ....



**బూర్గంపహాడ్ మండలం/ప్రజావాణి/ప్రతినిధి, జూన్13** గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భూక్య ప్రసాద్ నాయక్ ను శనివారం హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు స్వయంగా అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుసాక గ్రామపంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షులు ధారావత్ రామకృష్ణ గారు,. డాక్టర్లతో స్వయంగా మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ప్రసాద్ నాయక్ తిరిగి కోలుకొని ఎప్పటి లాగానే మన ముందుకు రావాలని ఆక్షేపించారు. త్వరగా కోలుకొని యధావిధిగా సంఘం కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. పూర్తిగా కోలుకునే వరకు తగు జాగ్రత్తలు మరియు విశ్రాంతి తీసుకోవాలన్నారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పుసాక గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు అజ్మీర బాబురావు, ధరావత్ జానకి రాంబాబు బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధరావత్ రమేష్, ధరావత్ సక్రు,ధరావత్ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# కడుపునొప్పి భరించలేక ఇరిగేషన్ ఉద్యోగి మృతి



**బీర్కూర్:** బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామానికి చెందిన పందుల సాయిలు( 48)శుక్రవారం రాత్రి 11 గంటలకు గత ఆరు నెలలుగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి కడుపునొప్పి విపరీతం కావడంతో ఇంట్లోని వంటగదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి పంచనామా చేశారు. మృతునికి మూడేళ్ల కిందట అతని భార్య చనిపోయింది. అతన్ని ముగ్గురు పిల్లలు ఉన్నారు. పందుల సాయిలు ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో నిజం సాగర్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నెంబర్ 20,కాలువపై లష్కర్ గా మూడు సంవత్సరాలు గా ఉద్యోగం చేస్తున్నాడు. సాయిలు ఎంత వైద్యం చేసినా తగ్గకపోవడంతో మనస్థాపం గురైనాడు.మూడు రోజుల నుండి కడుపునొప్పి తీవ్రం కావడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పుల్కల్ మండలంలో భారీ వర్షం

- హర్ష బావ వ్యక్తం చేస్తున్న రైతులు







**ప్రజావాణి జూన్ 13 .** పుల్కల్ మండల పరిధిలో శనివారం నాడు భారీ వర్షం కురవడంతో పత్తి విత్తనాలు వేసిన రైతులు తీవ్ర హర్షవం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా మృగశిర కార్తి ప్రారంభం దశలో ఇలాంటి వర్షాలు పడడం ఎంతో హర్షించదగ్గ విషయమని పలు గ్రామాల రైతులు అంటున్నారు అంతేకాకుండా ఇలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు అంటున్నారు అంతేకాకుండా ఇటీవల తమ పంట పొలాల్లో సాగు చేసిన పత్తి పంటలకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని మండలంలోని పలు గ్రామాల రైతులు ఇవ్వరా హర్ష భావం వ్యక్తం చేస్తున్నారు ఇలాగేనే ప్రకృతి అనుసరించి రాబోయే నాలుగు నెలలు ఇలాగే వర్షాలు అధికంగా కురిసి తమను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు వేడుకుంటున్నారు గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అకాల వర్షాలు కురిసి రైతులను ముంచవద్దని పలు గ్రామాల రైతులు ఆ దేవున్ని ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు అంతేకాకుండా సకాలంలో సమృద్ధిగా వర్షాలు గురించి రైతన్నలను ఆదుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# పన్నెండవ వేతన కమిటీ ఏర్పాటుకై అన్ని సంఘాలను ఏకం చేస్తాం

- కార్మిక సంఘం సీఐటీయూ.




**గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి జూన్ 13**బొగ్గు గని కార్మికుల హక్కుల రక్షణకై,పన్నెండవ వేతన కమిటీ తక్షణ ఏర్పాటు కోసం అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి పోరాడుతామని ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ స్పష్టం చేసింది.వర్కింగ్ కమిటీ సమావేశాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి.ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు జీ.కే.శ్రీవాస్తవ జెండాను ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య ఆల్ ఇండియా సీఐటీయూ అధ్యక్షుడు సుదీప్ దత్తా, ఉపాధ్యక్షుడు తపన్ సేన్, ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి డి.డి.రామానందన్ తో పాటు కోల్ ఇండియాకు చెందిన అన్ని అనుబంధ సంఘాల వర్కింగ్ కమిటీ సభ్యులు, సింగరేణి సంస్థకు చెందిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి ప్రతినిధులు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.లేబర్ కోడ్ల సాకుతో వేతనాల ఆలస్యం సరికాదు కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ల పేరు చెప్పు,బొగ్గు గని కార్మికుల వేతన సవరణ కమిటీ ఏర్పాటును ఆలస్యం చేయడం దుర్మార్గమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం కోల్ ఇండస్ట్రీలోనే లేబర్ కోడ్లను బలవంతంగా అమలు చేస్తామంటే ఊరుకునేది లేదని,దీనిపై అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల బొగ్గు పరిశ్రమలో శాశ్వత, పర్మనెంట్ కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గుతోందని, కాంట్రాక్టు కార్మికుల సంఖ్యను విపరీతంగా పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు. మరోవైపు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు కూడా సరిగా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నా.. యాజమాన్యాలు గానీ, కాంట్రాక్టర్లు గానీ పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.రాబోయే ఆందోళనల్లో పర్మనెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులను కూడా భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.కోల్ ఇండియా నిర్వీర్యానికి కుట్ర కోల్ ఇండియాలో రెవెన్యూ షేరింగ్,ఆదాయ భాగస్వామ్యం ఎమ్.డి.ఓ మైన్ డెవలపర్ అండ్ ఆపరేటర్ పద్ధతుల్లో ప్రైవేట్ సంస్థలకు బొగ్గు గనులను కేటాయిస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే పద్ధతులకు కేంద్రం తెరలేపిందని ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరించే కుట్రలో భాగంగానే,బొగ్గు రంగాన్ని పూర్తిస్థాయిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని నాయకులు విమర్శించారు.ఈ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా, కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ,ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల వర్కింగ్ కమిటీ సభ్యులతో పాటు రామగుండం అర్జీ టు ఏరియా కుంట ప్రవీణ్ కుమార్ వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియా నుండి వర్కింగ్ కమిటీ సభ్యులతో పాటు రామగుండం అర్జీ టు ఏరియా నుండి కుంట ప్రవీణ్ కుమార్ వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డావొడితల ప్రణవ్

- హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ప్రణవ్
- ప్రభుత్వం అధికారంలో ఉండి ఎమ్మెల్సీ,విప్ గా ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డి ఏం చేయలే
- కౌశిక్ రెడ్డి రాజీనామా చేసి రా అప్పుడు తెలుస్తుంది నీ సత్తా ఏంటో మా సత్తా ఏంటో
- ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రొసీడింగ్స్ కు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించలేదు
- అభివృద్ధి ఓర్వలేక కాంగ్రెస్ పై నిందలు
- సర్ పై హుజూరాబాద్ లో బీఎల్ఏ లకు ప్రత్యేక అవగాహన సదస్సు
- కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం,సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి







**జమ్మికుంట జూన్ 13 (ప్రజావాణి)**బై ఎలక్షన్ తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని,ఇక్కడున్న కౌశిక్ రెడ్డి పిచ్చి లేసినట్టు ప్రవర్తిస్తునాడే తప్ప అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో ప్రతాప సాయి గార్డెన్ లో సర్ పై బిఎల్ఏ లకు అవగాహన సదస్సు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం,సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ సర్ పై జాగ్రత్తగా ఉండాలని,ఓటరు నమోదు జాబితా తొలగించే, జతచేర్చే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు.హుజురాబాద్ ఇకపై కాంగ్రెస్ అడ్డా అని దానికి ఉదాహరణ హుజురాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరిందని,సర్పంచుల స్థానంలో మొదటి స్థానం,ఎంపీలో,ఎమ్మెల్సీ లో ముందు స్థానంలో ఉన్నామని ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని, వడ్ల,మక్కల కొనుగోలుపై అబద్ధాలు చెప్పారని జమ్మికుంట మార్కెట్ లో సుమారు లక్ష క్వింటాళ్ల పై చిలుకు మక్కలు కొనుగోలు చేశామని,చివరి గింజ వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేశామని ఇది మా ప్రభుత్వ పనితీరు అని అన్నారు.కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఏం పని చేశాడో,ఎన్ని నిధులు తీసుకొచ్చావో చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు.కనీసం ఉప ఎన్నికల్లో ఇచ్చిన పనులు,ప్రొసీడింగ్స్ కూడా పూర్తి చేయలేదని ఉప ఎన్నిక తర్వాత 2న్నర సంవత్సరాల్లో వారి ప్రభుత్వమే ఉంది అయిన వారు ఇక్కడ అభివృద్ధికి నిధులు మంజూరు చేపించలేదని,ఎమ్మెల్సీగా,విప్ గా,ఎమ్మెల్యేగా హుజురాబాద్ అభివృద్ధికి తట్టెడు మట్టి కౌశిక్ రెడ్డి తీయలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులను ఆదుకున్నామని 10 సంవత్సరంలో చేసిన రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే సంవత్సరంలో చేశామని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు మాయం,నిధులు మాయం,అప్పుల కుప్పగా చేశారని 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమం,అభివృద్ధి కాంక్షించినదని అన్నారు.ఉనికి కాపాడుకోవడం కోసమే మాట్లాడుతున్నారు తప్ప ప్రజల్లో ప్రజాబలం బిఆర్ఎస్ కి లేదని అన్నారు.రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.రాజకీయాల కోసమే దళిత సోదరులను వాడుకున్నారని గత ప్రభుత్వం 2 ఏళ్లు అధికారంలో ఉన్నా ఎందుకు పూర్తి స్థాయిలో దళిత బంధు నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.కౌశిక్ రెడ్డిని ప్రజలు తిరస్కరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి,కౌన్సిలర్లు,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లు,డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,దేవాలయ చైర్మెన్ లు,అన్ని మండలాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,మహిళా అధ్యకురాల్లు,జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మైనారిటీ నాయకులు,సేవాదళ్, బ్లాక్ కాంగ్రెస్,అనుబంధ సంఘాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇంచార్జీలు,సీనియర్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారుబిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హుజూరాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదుబిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో హుజూరాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదని ప్రశ్నించారు ప్రణవ్.కనీసం ఉప ఎన్నికల సమయంలో స్వయంగా హరీష్ రావు ఇచ్చిన ప్రొసీడింగ్స్ వెనక్కి మళ్ళాయనీ,ఆనాడు పదేళ్లు ఉండి చేయలేదు ఇప్పుడు గెలిపిస్తే చేస్తామని ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని హరీష్ రావుకు సూచించారు.కౌశిక్ రెడ్డి మాయలో పడి హరీష్ రావు కూడా అబద్ధాలు మాట్లాడారని,హుజూరాబాద్ ప్రజలు చైతన్యవంతులనీ అన్ని గమనిస్తున్నారని అన్నారు.

# బినామీ ఫెర్టిలైజర్ షాపులపై ఉక్కుపాదం మోపాలి..!

- గిరిజనుల పేర్లతో బినామీ లైసెన్సులపై ఫెర్టిలైజర్ షాపుల నిర్వహణ..!
- అవగాహన లేని సిబ్బందితో రైతులకు తప్పుడు సూచనలు..!
- మండలంలో ఫెర్టిలైజర్ షాపుల తనిఖీలు నిర్వహించాలని..!
- నకిలీ విత్తన మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి...
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్..



**పాల్వంచ/మన ప్రజావాణి (జూన్ 13):** ఏజెన్సీ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న బినామీ ఫెర్టిలైజర్ వ్యాపారాలను అరికట్టి, అమాయక రైతులను దోచుకుంటున్న నకిలీ విత్తన మాఫియాపై ఉక్కుపాదం మోపాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. పాల్వంచ మండల అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సేవాలాల్ సేన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ తనిఖీలు కేవలం నామమాత్రంగానే జరుగుతున్నాయని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు స్థానికుల పేర్లతో బినామీ లైసెన్సులు పొంది ఫెర్టిలైజర్ షాపులు నిర్వహిస్తున్నారని అన్నారు. అసలు యజమానులు ఇతర రాష్ట్రాలు లేదా, విదేశాల్లో ఉంటూ, ఇక్కడ వ్యాపారాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. మందులు, ఎరువులు, విత్తనాలపై సరైన అవగాహన లేని వ్యక్తులను తక్కువ జీతాలకు నియమించి, దుకాణాలు నడుపుతున్నారని విమర్శించారు. దీంతో రైతులకు తప్పుడు సలహాలు ఇచ్చి తీవ్ర నష్టాలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయక గిరిజన రైతుల అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని ఖాతాల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా ప్రతిరోజూ మండలాల వారీగా ఆకస్మిక దాడులు నిర్వహించాలని కోరారు. లైసెన్స్ కలిగిన అసలు యజమాని షాపులో ఉన్నాడా, సిబ్బందికి వ్యవసాయ ఇన్పుట్లపై అవగాహన ఉందా అనే అంశాలను పరిశీలించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపుల లాలు నాయక్, నరేష్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకులు మాద్రి పృథ్వీరాజ్





**పటాన్చెరు, జూన్ 13(ప్రజావాణి) :** పటాన్చెరు పట్టణంలోని శాంతినగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు స్వయంగా ప్రసాదం పంపిణీ చేస్తూ సేవలందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యతనిస్తూ ప్రజలతో మమేకమవుతున్న మాద్రి పృథ్వీరాజ్ సేవాభావాన్ని భక్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయికాడి విజయ్, జేఏసీ చైర్మన్ వంగరి అశోక్, ఎల్లారెడ్డి, ప్రవీణ్, సంతోష్, శ్రావణ్, చంద్రశేఖర్ తదితరులతో పాటు శాంతినగర్ కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపే కళాశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న ఇంటర్ విద్యా శాఖ అధికారుల
- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్.







**మేడిపల్లి జూన్ 13( మన ప్రజావాణి)**విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం మేడిపల్లి మండలం, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తగరగతులు నిర్వహిస్తున్న 9 ఎడ్యుకేషన్ కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అన్వర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ కళాశాలలు ఎటువంటి ఇంటర్ బోర్డు అనుమతులు లేకున్నా,ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, విద్యార్థులను చేర్చుకొని, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి.9 ఎడ్యుకేషన్ కళాశాలకు ఎటువంటి గుర్తింపు లేకున్నా విద్యార్థులను చేర్చుకొని, వారిని వారి తల్లితండ్రులను మోసం చేస్తున్నారు.ఇప్పటికే వారి నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసి,అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నారు.కాబట్టి విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో ఉండే అవకాశం ఉన్నది.తక్షణమే ఇంటర్ విద్యాధికారులు ఈ కళాశాల తనిఖీ చేసి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణ,సాయి కుమార్, శ్రీకాంత్,సాయి ఈశ్వర్,అభిషేక్, సిద్ధు,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం -- పర్యావరణాన్ని కాపాడుదాం: మగ్గిడి తిరుపతి



**ప్రజావాణి, జన్నారం:**జన్నారం మండల ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రముఖ పరిశ్రమికవేత్త, ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ చైర్మన్ మగ్గిడి తిరుపతి పిలుపునిచ్చారు. ప్రస్తుతం వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో ప్లాస్టిక్ వినియోగం విస్తృతంగా పెరిగిందని, ఇది పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారుతోందని ఆయన పేర్కొన్నారు.ప్లాస్టిక్ వస్తువులు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, వాటి అధిక వినియోగం వల్ల భూమి, నీరు, గాలి కాలుష్యానికి గురవుతున్నాయని తెలిపారు.అలాగే జీవ వైవిధ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతూ జంతువులు, పక్షులు, జలచరాల మనుగడకు ప్రమాదం కలిగిస్తోందన్నారు. ప్లాస్టిక్ పూర్తిగా కుళ్లిపోవడానికి వందల సంవత్సరాలు పట్టడం వల్ల భవిష్యత్ తరాలకు కూడా ఇది పెద్ద సమస్యగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీల ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ సంచుల స్థానంలో గుడ్డ సంచులు, కాగిత సంచులు మరియు ఇతర పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు.ప్రస్తుత తరం ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు కట్టుబడి పనిచేస్తే, రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమని మగ్గిడి తిరుపతి అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలకు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పరామర్శించి .. ఆర్థిక సహాయం అందజేసారు





**ప్రజవాణి మిర్యాలగూడ నియోజకవర్గం జూన్ 13**అడవిదేవులపల్లి, జూన్ 13 అడవిదేవులపల్లి గ్రామ శివారులో నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధితుల కుటుంబాలను నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ శనివారం పరామర్శించారు.ఈ ప్రమాదంలో ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పగిల్లా అక్కులు, అలాగే అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన బొమ్మకంటి నర్సయ్య మృతి చెందిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తక్షణమే స్పందించి బాధిత గ్రామాలను సందర్శించారు.పూలమాలలు వేసి నివాళులు మృతుల నివాసాలకు వెళ్లిన ఎమ్మెల్సీ,శంకర్ నాయక్ వారి భౌతికకాయాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను కలుసుకుని, వారిని ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, కుటుంబంలో సంపాదించే వ్యక్తులను కోల్పోవడం అత్యంత బాధాకరమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు."అక్కులు, నర్సయ్యల అకాల మరణం వారి కుటుంబాలకు తీరని లోటు. ఈ కష్టసమయంలో బాధిత కుటుంబాలకు మా ప్రభుత్వం మరియు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాం." ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తక్షణ ఆర్థిక సహాయంబాధిత కుటుంబాలు కోలుకోవడానికి తన వంతు సహాయంగా బిఎమ్మెల్సీ శంకర్ నాయక్ తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతటితో ఆగకుండా, ప్రభుత్వ పరంగా రావాల్సిన ప్రమాద బీమా మరియు ఇతర సహాయక చర్యలు త్వరగా అందేలా చూస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చిన రమయ్య మండల పార్టీ అధ్యక్షులు రామావత్ బాలు కూరాకుల శ్రీనివాస్యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకొండ హరీష్ NSUI మండల ప్రెసిడెంట్ గొడుగు హనుమయ్య పెద్దింటి రాంమూర్తి బిళ్ళకంటి నర్సింహారావు రామూర్తి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బోయిన్‌పేట్‌లో నూతన రోడ్డు పనులకు శ్రీకారం



**మంథని నియోజక వర్గం, జూన్ 13, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్‌పేట్ కల్లు మండువ నుంచి నాగులమ్మ గుడి వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులను 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత-క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయిన్‌పేట్ ప్రజల తరఫున రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్‌బాబు, మున్సిపల్ చైర్మన్ వొద్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్‌కు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ రోడ్డు పనులు పూర్తయితే రాకపోకలు మరింత సులభతరం అవుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# అందోల్-జోగిపేటలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం







**మన సమగ్ర ప్రజావాణి జూన్ 13 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి అసిల్ హాస్పటల్ సిబ్బంది ఆధ్వర్యంలో అందోల్-జోగిపేట మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ జీషాన్ నేతృత్వంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది.ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. సుమారు 165 మంది ప్రజలు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు మరియు వైద్య సేవలను పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందోల్-జోగిపేట మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి హాజరయ్యారు. అలాగే 16వ వార్డు కౌన్సిలర్ శ్రీను 18వ వార్డు కౌన్సిలర్ అనిల్ కో-ఆప్షన్ సభ్యుడు ప్రవీణ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం కోసం మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, వైద్య బృందం, నిర్వాహకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ముఖ్య మంత్రి రిలీవ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గౌతు శిరీష బాధితులకు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం పలాస శాసన సభ్యులు గౌతు శిరీష సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మొత్తం 16 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం రూ. 6,33,995 /- (అక్షరాల ఆరు లక్షల ముప్పై మూడు వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు మరియు పలువురు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే గౌతు శిరీష కు కృతజ్ఞతలు తెలిపారు.

# చెంగిచెర్ల శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్, కొత్త చందర్ గౌడ్





**మేడిపల్లి జూన్ 13( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుర్రి శివశంకర్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, వర్షకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులు ప్రారంభించామని, యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అర్జున్,శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్,కాలనీ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లి దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం

- కల్లెపల్లి అశోక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 13** గత నెలలో పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాల సందర్భంగా దళితులపై జరిగిన దాడికి ఇప్పటివరకు న్యాయం జరగలేదని నిరసిస్తూ, ఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ నుంచి డీసీపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెగడపల్లి గ్రామంలో దళితులను ఆలయంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దళితులపై దాడులకు పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలని డీసీపీని కోరారు. దళితులపై జరుగుతున్న వివక్షను అరికట్టేందుకు, గ్రామంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.దాడి జరిగినప్పటి నుంచి బాధితులపై వేధింపులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా పని ప్రదేశాల్లో మహిళలను అసభ్య పదజాలంతో అవమానిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడంతో పాటు వారి భద్రతకు అధికారులు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అధికారులు బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయకపోతే, దళిత సంఘాలు, ప్రజా సంఘాలను కలుపుకుని పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పల్లె సదానందం, అంబాలా రాజేందర్, పాపయ్య, బొంకూరి కైలాసం, రామలక్ష్మి, జిల్లాల ప్రశాంత్, సత్తూరి అనిల్‌తో పాటు గ్రామానికి చెందిన దళితులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి లోబిజెపి ఆధ్వర్యంలో స్వచ్ భారత్






**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి జూన్ 13:**భారతీయ జనత పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లో స్వచ్ భారత్ కార్యక్రమం లో భాగంగా భక్త రామదాసు మందిరం బజారు లో ప్లాస్టిక్ వ్యర్థలను తొలగించి బజారు లో ఉన్న చెత్త చేదారం తొలగించడం జరిగింది భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంన పల్లెలు, గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రగా ఉంచాలని గ్రామాలలో శుభ్రంగా ఉండటం వలన అంటూ వ్యాధులకు దూరంగా ఉంటారని సీజన్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలని ప్రధానమంత్రి ప్రజలను కోరటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు నున్నా రవికుమార్, మండల ప్రధానకార్యదర్శి మల్లెబోయిన గోవిందరవు, మండల అధికార ప్రతినిధి, సూరేపల్లి జ్ఞానరత్నం, మహిళా మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, పుట్టా సత్యనారాయణ, ఎలిగేటి గిరి, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, ఎలిగేటి వెంకటేష్,అల్లు కృష్ణారావు పోతనబోయిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్



**మంథని నియోజక వర్గం, జూన్ 13, ప్రజావాణి:** మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఈ నెలలో జరిగే దేశవ్యాప్త ఉద్యమాలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య, రాజేష్, పోచమ్మ, సుక్కమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై లోతైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : దుర్గం లింగేశ్వర్



**ప్రజావాణి -- జన్నారం** ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలం, ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లింగేశ్వర్ తనపై జరిగిన దౌర్జన్యం, తన ఇంటిపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోకుండా పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ కార్యాలయం స్పందించి ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే డీసీపీ కార్యాలయం నుంచి కూడా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన లేఖ జారీ అయినప్పటికీ, సంబంధిత అధికారులు ఆ ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచి బాధ్యులకు సహకరిస్తున్న ఎస్ఐ, సీఐలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్, రాష్ట్ర డీజీపీ, రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ తదితర అధికారులకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ప్రజల ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించకుండా ఆలస్యం చేస్తున్న అధికారులపై శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జన్నారం పోలీస్ స్టేషన్‌లో తాను ఇచ్చిన ఫిర్యాదులపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తనకు మరియు తన కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని ప్రత్యేకంగా కోరినట్లు తెలిపారు. బాధితుడికి న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని దుర్గం లింగేశ్వర్ విజ్ఞప్తి చేశారు.

# అన్నపూర్ణ సేవా సమితికితెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నంది అవార్డు పురస్కారం





**జమ్మికుంట జూన్ 13 ( ప్రజావాణి):** ఓం నమశ్శివాయశ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో గత నాలుగు సంవత్సరముల నుండి మా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు దాతల సహాయ సహకారాలతో నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం చేయుచున్నాము ఈ సేవా కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని మా మా సేవను గుర్తించి తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగ ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కాలోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు మాకు తెలంగాణ స్ఫూర్తి నంది అవార్డు ఈరోజు వరంగల్ వేదిక గా టీఎన్జీవోస్ బిల్డింగ్ ఇవ్వడం జరిగినది ఈ అవార్డు ని మేము స్ఫూర్తిగా భావించి భవిష్యత్తులో ఇంకా అనేక సేవా కార్యక్రమా లలో మా సేవా సంస్థ పాల్గొని ఇలాగా ప్రజల మన్ననలు పొందుతామని అన్నపూర్ణ సేవా సమితి వారు ఒక ప్రకటనలో తెలియజేశారు

# మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం



**నంగునూరు, ప్రజావాణి, జూన్ 13:** మండల కేంద్రమైన నంగునూరుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి శనివారం రోజున నిర్వహించినమధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఈవో పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి నంగునూరు, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో నిర్వహించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నంగునూరు మండల విద్యాధికారి (ఎంఈవో) పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం నంగునూరులో నిర్వహించిన వంట నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి కీలకమని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. భోజనం తయారీలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ, నాణ్యమైన సరుకులను మాత్రమే వినియోగించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరుకు అను గుణంగా ఆహార పదార్థాల వినియోగం, నిల్వల నిర్వహణలో పారదర్శకత ఉండాలని తెలిపారు. వంటశాలలు, భోజనశాలలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహారం వడ్డించే సమయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. భోజనం నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రభుత్వ మార్గదర్శ కాలను కచ్చితంగా అమలు చేయాలని ఎంఈవో ఆదేశించారు. సమావేశంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాలమాకుల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పోతి గంటి ప్రభాకర్ రావు సత్యనారాయణ టీ కనకయ్య మనీష్ కుమార్ సిఆర్పిలు పెంటయ్య మోహన్ బాబు రేణుక మరియు మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు పాల్గొన్నారు.

# చింత చిగురు...దాని వల్ల కలిగే ప్రయోజనాలు...

- చింత చచ్చినా పులుపు చావలేదు... అన్న సామెతను మీరు వినే ఉంటారు.



**హైదరాబాద్ (జూన్ 13): చింత చిగురుతో ఎన్నో లాభాలు ఉన్నాయి. అవి:**

1. చింత చిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్గా పనిచేసి విరేచనం సులభంగా అయ్యేలా చేస్తుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది. పైల్స్ ఉన్న వారికి కూడా చింత చిగురు బాగానే పనిచేస్తుంది.
2. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల చింత చిగురు చెడు కొలెస్ట్రాల్ను తగ్గించి అదే క్రమంలో మంచి కొలెస్ట్రాల్ను పెంచుతుంది.
3. వణుకుతూ వచ్చే జ్వరం తగ్గాలంటే చింత చిగురును వాడాలి. ఎందుకంటే ఇందులోని ఔషధ కారకాలు వైరస్ ఇన్ఫెక్షన్లపై పోరాడుతాయి.
4. చింత చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
5. వేడి వేడి మసాలా పదార్థాలు తినడం వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను చింత చిగురు తగ్గిస్తుంది.
6. గుండె జబ్బులు రాకుండా చూస్తుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
7. కడుపులో నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుంది.
8. జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలగించడంలో చింత చిగురు బాగా ఉపయోగపడుతుంది.
9. చింత చిగురులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధి లభిస్తాయి. ఇందు వల్ల ఇది శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్ గుణాలు దీంట్లో ఉన్నాయి.
10. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసే ఔషధ గుణాలు చింత చిగురులో ఉన్నాయి.
11. తరచూ చింత చిగురును తింటే ఎముకలు దృఢత్వాన్ని సంతరించుకుంటాయి.
12. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారు చింత చిగురును తమ ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.
13. డయాబెటిస్ ఉన్న వారు కూడా చింత చిగురును వాడవచ్చు. ఇది వారి రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.
14. ఆల్కహాల్ను ఎక్కువగా సేవించడం వల్ల కలిగే హ్యాంగోవర్ నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది.
15. చింత చిగురును పేస్ట్లా చేసి దాన్ని కీళ్లపై ఉంచితే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ సమస్యతో బాధ పడుతున్న వారికి ఇది మేలు చేస్తుంది.
16. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపే గుణాలు చింత చిగురులో ఉన్నాయి. ఇది యాస్ట్రిజెంట్లా పనిచేస్తుంది.
17. నేత్ర సంబంధ సమస్యలను కూడా చింత చిగురు దూరం చేస్తుంది. కళ్లు దురదగా ఉన్నప్పుడు కొంత చింత చిగురు తింటే ఉపశమనం కలుగుతుంది.

# వైసీపీ మహా నిరసన ర్యాలీ విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలుకు కృతజ్ఞతలు ...

- వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు...




**పలాస ప్రజావాణి ప్రతినిధి** కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పలాస పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహా నిరసన ర్యాలీ అభూతపూర్వ స్పందనతో విజయవంతమైందని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ మహా నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులతో పాటు సామాన్య ప్రజానీకం కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారని తెలిపారు. కూటమి రెండేళ్ల పాలనలో అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలు, సంక్షేమ పథకాల రద్దు, రెండేళ్ల పాలనలో చంద్రబాబు పొడిచిన వెన్నుపోటు వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీకి అన్ని వర్గాల నుండి మద్దతు లభించిందన్నారు. పలాస పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొని కూటమి ప్రభుత్వ తీరుపై నిరసన గళం వినిపించారని వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా, అధికారంలోకి వచ్చాక ప్రజలను కూటమి ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని ఆయన మండిపడ్డారు.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తిన పార్టీ శ్రేణులకు, అభిమానులకు, నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

రాబోయే రోజుల్లో కూడా ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ పోరాటాలను మరింత ఉద్ధృతం చేస్తుందని ఈ సందర్భంగా దుర్యోధనరావు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడతామని, ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు అండగా నిలిచేందుకు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

# 33% మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి

- ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి..
- మహిళలను పిల్లల్ని కనే యంత్రాలుగా చూడడం మానుకోవాలి...
- పి.ఓ.డబ్ల్యు 9వ రాష్ట్ర మహాసభల పిలుపును విజయవంతం చేయాలి
- బొడ్డపాడులో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది..






**పలాస ప్రజావాణి ప్రతినిధి** గుంటూరులో మే 23, 24 తేదీలలో జరిగిన ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) 9వ రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా శనివారము పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ మాట్లాడుతూ, ఎటువంటి షరతులు లేకుండా ఒబీసీ, మైనారిటీ మహిళలకు సబ్‌కోటాలతో సహా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలన్నది దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రజాస్వామ్య ఆకాంక్ష అని పేర్కొన్నారు. మహిళా ఉద్యమాలు, ప్రజాస్వామిక శక్తుల పోరాటాల ఫలితంగానే మహిళా రిజర్వేషన్ సాధ్యమైందని, దానిని "నారీ శక్తి వందన్" పేరుతో రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం సరైంది కాదని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ మాట్లాడుతూ, మహిళలను మనుషులుగా కాకుండా పిల్లలను కనే యంత్రాలుగా చూసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. "ఒక బిడ్డ వద్దు -- ముగ్గురు బిడ్డలు ముద్దు" అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవని అన్నారు. మహిళలపై మనువాద భావజాలాన్ని రుద్దే ప్రయత్నాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు, ముఖ్యంగా మహిళలు, దళితులు, ఆదివాసీలకు ఉపాధి, ఆదాయం, సామాజిక భద్రత కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం నిధుల కోతలు, పని దినాల తగ్గింపు, వేతనాల చెల్లింపుల్లో జాప్యం ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకురావాలనుకుంటున్న వి.బి.జి.ఆర్.వై పథకం ద్వారా ప్రజలకు చట్టబద్ధమైన ఉపాధి హక్కు లేకుండా చేస్తున్నారని, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం భరించిన నిధులలో 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం వల్ల పథకం అమలు దెబ్బతింటుందని అన్నారు. అందువల్ల ప్రస్తుతం అమల్లో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ మూడు ప్రధాన డిమాండ్లపై జూన్ 1 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు, ధర్నాలు, సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 15వ తేదీన ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, జిల్లా కమిటీ సభ్యురాలు వంకల డిల్లేశ్వరి, బొడ్డపాడు మహిళా సంఘం లలిత, వరాలమ్మ, కళావతి పాణిగ్రాహి, హేమావతి, పార్వతి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోరపల్లి గ్రామ నివాసి గండి రంజిత్ కుమార్ గౌడ్ కు నందిఅవార్డు పురస్కారం

- ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ
- మీడియా రంగంలో రాణిస్తున్న కొరపల్లి గ్రామానికి చెందిన గండి రంజిత్ కుమార్ గౌడ్ కు అరుదైన పురస్కారం
- తెలంగాణ అవతరణ లభించింది తెలుగు వెలుగు సాహితీ వేదిక





**జమ్మికుంట జూన్ 13 (ప్రజావాణి):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గండి రంజిత్ కుమార్ గౌడ్ కి తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారాన్ని జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో వరంగల్ టిఎన్జీవో ఆఫీసులో అందుకున్నారు మీడియా రంగంలో రెండు దశాబ్దాలుగా పనిచేయడమే కాకుండా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులకు చేరవేస్తూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పురస్కారానికి ఎంపిక అయ్యాడు. తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడంతోపాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తున్న ఉద్యమకారులను చిత్రీకరిస్తూ మీడియా రంగంలో సేవలు అందించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ అవార్డుతో తన బాధ్యత మరింతగా పెరిగిందని పేర్కొన్నారు

# సమస్త పూర్వ విద్యార్థుల సందడి.. ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ కలయిక

- ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్





**షాబాద్//, జూన్ 13( ప్రజావాణి)**షాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 1975 నుంచి 2026 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు హాజరై తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీం భరత్ మాట్లాడుతూ... తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.ఆ సమయంలో గురువులను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందించిన మాజీ, ప్రస్తుత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకున్న పూర్వ విద్యార్థులు వారితో కలిసి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపుపై చర్చలు జరిపారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్ లో గట్లమల్యాల విద్యార్థిని

- ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ సీటు కైవసం!




**ప్రజావాణి,నంగునూరు, జూన్ 13:**జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాల్లో సిద్దిపేట జిల్లా గట్లమల్యాల గ్రామ విద్యార్థిని మోర వర్ష అద్భుత ప్రతిభ కనబరిచారు. శనివారం విడుదలైన జోసా మొదటి విడత సీట్ల కేటాయింపులో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (జూజు) సీటును సాధించింది. ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆల్ ఇండియా స్థాయిలో 1544వ ర్యాంక్ సాధించగా, ఓబీసీ కేటగిరీలో 263వ ర్యాంకుతో ఈ అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు.జేఈఈ అడ్వాన్స్‌డ్ మాత్రమే కాకుండా ఇటీవల విడుదలైన వివిధ పోటీ పరీక్షల్లోనూ వరుస ర్యాంకులతో తన విజయకేతనాన్ని ఎగురవేసింది. జేఈఈ మెయిన్స్-2026 పరీక్షలో ఏకంగా 99.92 పర్సంటైల్ సాధించింది. ఆల్ ఇండియా స్థాయిలో 1362వ ర్యాంక్, ఓబీసీ కేటగిరీలో 235వ ర్యాంక్ సొంతం చేసుకుంది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన టీజీ ఎప్‌సెట్-2026 పరీక్షలోనూ రాష్ట్ర స్థాయిలో 148వ ర్యాంక్ సాధించి తన అసాధారణ ప్రతిభను చాటుకుంది. విద్యార్థిని స్వగ్రామం నంగునూరు మండలం గట్ల మల్యాల కాగా, ప్రస్తుతం వీరి కుటుంబం సిద్దిపేటలో నివసిస్తోంది. విద్యార్థి తల్లిదండ్రులు బింగి కవిత, మోర గణేశ్ ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం విశేషం. తండ్రి మోర గణేశ్ కొహెడ మండలం గుండారెడ్డి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి బింగి కవిత నంగునూరు మండలం బీసీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్నారు. వర్ష పెద్ద నాన్న మోర మోహన్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. చిన్నప్పటి నుంచి ఇంట్లో ఉన్న విద్యా వాతావరణం, తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, విద్యార్థి పట్టుదల, కఠిన శ్రమే ఈ అద్భుత విజయానికి కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థ అయిన ఐఐటీ బాంబేలో, అదీ ఎంతో డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ గ్రూపులో సీటు సాధించడంతో విద్యార్థి స్వగ్రామమైన గట్ల మల్యాల గ్రామంతో పాటు సిద్దిపేటలో వ్యక్తమవుతున్నాయి. జిల్లా గర్వించదగ్గ విజయాన్ని సాధించిన ఈ విద్యార్థిని, అతని తల్లిదండ్రులను గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు బంధుమిత్రులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ 'మహా' నిధులు:

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- దేవాలయాల పునర్నిర్మాణానికి రూ. 2,216 కోట్లు మంజూరు
- గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు మరో రూ. వెయ్యి కోట్లు
- బాసర టు భద్రాచలం గోదావరి కారిడార్ సుందరీకరణకు రూ. 802 కోట్లు
- రూ. 70 కోట్లతో గూడెంగుట్ట సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ
- మంత్రులు, ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం..
- స్వామివారి ప్రత్యేక దర్శనం
- ఆలయ పునర్నిర్మాణ ప్లానింగ్‌ను డిప్యూటీ సీఎంకు వివరించిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



**మంచిర్యాల జిల్లా: దండేపల్లి మండలం గూడెం విలేజ్ : ప్రజావాణి జూన్13**రాష్ట్రంలో ఆధ్యాత్మికతతో పాటు విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పట్నం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు.

పూర్ణకుంభ స్వాగతం.. స్వామివారి దర్శనం

ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఆలయ అర్చకులు, అధికారులు వేదమంత్రాల నడుమ 'పూర్ణకుంభం'తో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు డిప్యూటీ సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులకు తీర్థప్రసాదాలు అందించి, శేషవస్త్రాలతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ రావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్లానింగ్‌ను వివరించిన కమిషనర్ హనుమంతరావు

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు గారు గూడెంగుట్ట ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, భవిష్యత్ డిజైన్లు మరియు నిర్మాణ ప్రణాళికను (ప్లానింగ్) డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు మరియు ఎమ్మెల్యేలకు మ్యాపుల ద్వారా క్షుణ్ణంగా వివరించారు. భక్తులకు కల్పించబోయే అధునాతన వసతులు, ఆలయ శిల్పకళా వైశిష్ట్యం గురించి తెలియజేశారు.

మాట ఇస్తే తప్పని ప్రభుత్వం.. 37 రోజుల్లోనే నిధులు!

అనంతరం జరిగిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర పూర్తయిన మూడేళ్ల సందర్భంగా పిప్పిరిలో నిర్వహించిన సభలో గూడెంగుట్ట ఆలయ అభివృద్ధి ప్రస్తావన వచ్చిందని గుర్తు చేశారు. ఆ సభ జరిగిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈరోజు భూమిపూజ నిర్వహించడం ప్రజాప్రభుత్వ వేగానికి, నిబద్ధతకు నిదర్శనమన్నారు.

దాదాపు రూ. 70 కోట్ల భారీ నిధులతో గూడెంగుట్ట సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అద్భుతంగా, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నామని ప్రకటించారు.

?రెండున్నరేళ్లలోనే విప్లవాత్మక నిర్ణయాలు

తెలంగాణలోని దేవాలయాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. కేవలం రెండున్నర ఏళ్ల స్వల్ప కాలంలోనే ఆధ్యాత్మిక, సామాజిక రంగాల పురోగతికి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలను ఆయన వివరించారు:

ఆలయాల పునరుద్ధరణ:

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల అభివృద్ధి కోసం ఈ రెండున్నరేళ్లలోనే ప్రభుత్వం రూ. 2,216 కోట్లు మంజూరు చేసిందన్నారు.రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భక్తులకు అవసరమైన వసతులు, ఘాట్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 1,000 కోట్లను కేటాయించిందన్నారు.గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారించాం. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న పుణ్యక్షేత్రాల అభివృద్ధి, సుందరీకరణ కోసం రూ. 802 కోట్లు కేటాయించి పనులను వేగవంతం చేశామన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ. 74 కోట్లు.. వ్యవసాయానికి ప్రాణం

ఆధ్యాత్మికతతో పాటు ఈ ప్రాంత ప్రజల జీవనాధారమైన వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందులో భాగంగా గూడెంగుట్ట పరిధిలోని లిఫ్ట్ ఇరిగేషన్ (ఎత్తిపోతల పథకం) పునరుద్ధరణ పనుల కోసం రూ. 74 కోట్లు కేటాయించి, శంకుస్థాపన చేసుకోవడం శుభపరిణామన్నారు.

ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుపై ప్రశంసల జల్లు

మంచిర్యాల నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఆధ్యాత్మికత, సాగునీటి రంగాల అభివృద్ధికి బహుముఖ వ్యూహంతో ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావును భట్టి విక్రమార్క మనస్ఫూర్తిగా అభినందించారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించడమే ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన నిరూపిస్తున్నారన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కూడా ఆయన పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి పనిచేస్తున్నారని కొనియాడారు.

గూడెంగుట్ట సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి, రాబోయే రోజుల్లో జరిగే ప్రారంభోత్సవ మహోత్సవంలో కూడా మనమందరం ఇదే ఉత్సాహంతో పాల్గొందామని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు సన్మానం




**రాయికల్;జూన్ 13 (ప్రజావాణి)** రాయికల్ పట్టణంలోని శివాజీ రైతు యువజన సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్, ఎంసెట్, పాలిటెక్నిక్ తదితర పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం నిర్వహించారు.అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.విద్యార్థులు ఉన్నత చదువుల్లో మరింత రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తేవాలని, ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో శివాజీ రైతు యువజన సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కడపటి రాజేందర్, జిల్లాల గంగారెడ్డి,దమ్మ గంగారెడ్డి, రాజేందర్,రాజారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుపై స్పందన లేకపోవడంతో ఉన్నతాధికారులకు దుర్గం లింగేశ్వర్ విజ్ఞప్తి



**ప్రజావాణి -- జన్నారం**ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలం, ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లింగేశ్వర్ తనపై దాడి, దౌర్జన్యం చేసి ప్రాణహాని కలిగిస్తామని బెదిరించిన ఘటనపై జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై జన్నారం స్థానిక ఎస్సై గౌరవ గుర్రం ఉదయ్ కిరణ్ గారికి ఫిర్యాదు అందజేసినప్పటికీ, ఫిర్యాదును పెండింగ్‌లో ఉంచి స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలకు రక్షణ కల్పించి న్యాయం చేయాల్సిన పోలీసు అధికారులు ఫిర్యాదులపై సమయానుకూలంగా స్పందించకపోతే బాధితులకు న్యాయం ఎక్కడ దక్కుతుందో అర్థం కావడం లేదని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం మరియు చట్టాల ప్రకారం ప్రజల ఫిర్యాదులను పరిశీలించి న్యాయం చేయడం పోలీసుల బాధ్యత అని, అయితే తన ఫిర్యాదు విషయంలో ఆ విధంగా వ్యవహరించలేదని లింగేశ్వర్ తెలిపారు. తన ఫిర్యాదుపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి లోతైన విచారణ జరిపి న్యాయం చేయాలని రాష్ట్ర డీజీపీని కోరారు.అలాగే పోలీస్ స్టేషన్‌లో అందిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేసి పెండింగ్‌లో ఉంచుతున్న అధికారులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించేలా పోలీసు శాఖ చర్యలు చేపట్టాలని కోరారు.

# సమిష్టి కృషితోనే సమ్మె విజయం

- యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి



**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 13** మార్బుల్, టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ కార్యక్రమం ఐదవ రోజుకు చేరుకుంది. జూన్ 10న ప్రారంభమైన ఈ బంద్ జూన్ 20 వరకు కొనసాగనుంది. యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి ఆధ్వర్యంలో బంద్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోంది.ఈ సందర్భంగా శనివారం శాంతినగర్, బంధంపల్లి, గొల్లపల్లి, రాఘవాపూర్, గౌరెడ్డిపేట, ముత్తారం, హనుమంతునిపేట, చీకురాయి గ్రామాల్లో కల్లేపల్లి రవి పర్యటించి బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.బంద్ విజయవంతానికి సహకరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న మేస్త్రీలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషి, ఐక్యతతోనే సమ్మె విజయవంతమవుతుందని పేర్కొన్న రవి, ఇదే స్ఫూర్తితో మిగిలిన రోజుల్లో కూడా అందరూ సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమల్, మధు, రవీందర్ రావు, శంకర్, రమేష్, మనీష్, లోకేష్, రాజేష్‌తో పాటు పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు రుణ సౌకర్యం కల్పించాలి.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలంలో సిరిపురం ప్రధాన మూలమలుపు వద్ద గత కొన్ని సంవత్సరాల నుండి వీధి వ్యాపారులు ప్రజల రోజు వారి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు పండ్లు కూరగాయలు అత్యవసర పదార్థాలు చిన్న చిన్న వస్తువులు విక్రయిస్తూ వేల కుటుంబాలు తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నాయి అయితే వారి జీవితం అనేక సమస్యల్లో నిండుంది ప్రతిరోజు తెల్లవారుజామునే పనిని ప్రారంభించే వీధి వ్యాపారులు మార్కెట్ కి వెళ్లి సరుకులను కొనుగోలు చేసి వాటిని విక్రయించే ప్రదేశాలకు చేరుకుంటారు ఎండ వర్షం చలి వంటి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూనే తమ వ్యాపారాన్ని కొనసాగిస్తుంటారు ఒక్కరోజు వ్యాపారం సరిగా నడవక పోతే కుటుంబ ఖర్చులు నిర్వహించడం కష్టమవుతుందని అంటున్నారు చాలామంది రోజువారి ఆదాయం పైనే ఆధారపడుతున్నారు పిల్లల విద్య ఇంటి అద్దె వైద్య ఖర్చులు వంటి అవసరాలను తీర్చడానికి వారు కష్టపడుతున్నారు వీధి వ్యాపారులకు సరైన రుణ సదుపాయం కల్పిస్తే వారి జీవన ప్రయాణం మెరుగుపడుతుందని అంటున్నారు

# పోతిరెడ్డిపల్లి గ్రామంలో రైతుల విద్యుత్ మోటార్లు విద్యుత్ వైర్లు పైపులు దగ్ధం




**జమ్మికుంట జూన్ 13 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం రోజున ఊరు చివరిలో వ్యవసాయ పొలంలో అగ్ని మంటలు చెలరేగడంతో మంటలు గమనించిన పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు తాళ్లపల్లి రాజు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా స్పందించిన అగ్నిమాపక సిబ్బంది గ్రామంలోని ఇండ్ల దగ్గర చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ తో మంటలు వ్యాపిస్తూ వ్యవసాయ వృత్తిని నమ్ముకున్న రైతులు తాళ్లపెల్లి రాజు చేపూరి సమ్మయ్య బండారి శ్రీనివాస్ రైతులకు సంబంధించిన విద్యుత్ మోటార్లు పైపులు విద్యుత్ వైర్లు చెలరేగిన మంటలకు కాలి బూడిది అయ్యాయని రైతులు తెలిపారు రైతులకు సంబంధించిన అధికారులు సహాయం అందించాలని గ్రామ ప్రజలు కోరారు

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సి యు టి ఐ జిల్లా కమిటీ సభ్యుడు. బూడిద గణేష్



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతని మునిసిపల్ ఆవరణలో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వీరందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు కనీసం నెలకు వేతనం 26 వేల రూపాయల అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు మల్లేష్ చందు గట్టయ్య రాజేష్ పోచమ్మ సుక్కమ్మ భాగ్య పాల్గొన్నారు

## మిర్యాలగూడ రోడ్డు విస్తరణ, డ్రైనేజ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి -- యండి. అంజద్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జూన్ 13:** వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మిర్యాలగూడ పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా రోడ్డు విస్తరణ, డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని యండి. అంజద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ, డ్రైనేజ్ పనుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాలు ప్రారంభమైతే రోడ్లపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు వరద ముప్పు కూడా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత, ఆరోగ్యం, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. అవసరమైన నిధులను విడుదల చేసి పనులను వేగవంతం చేయడం ద్వారా వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. "వర్షాలు, వరదలు వచ్చి ప్రజలు ఆందోళనకు గురి కాకుండా మిర్యాలగూడ రోడ్డు విస్తరణ, డ్రైనేజ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి" అని యండి. అంజద్ డిమాండ్ చేశారు.

## వంద పడకల హాస్పిటల్‌ను ప్రారంభించాలి

● బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్



**పరకాల జూన్ 13 (ప్రజా వాణి )** పరకాలలో నూతనంగా నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వైద్యం కోసం వరంగల్, హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుందన్నారు. అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఆస్పత్రిని ఇంతవరకు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన ఆస్పత్రి ప్రారంభానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎందుకు చొరవ తీసుకోవడం లేదో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. కొత్త ఆస్పత్రిని ప్రారంభించక పోవడం వల్ల పాత ఆస్పత్రిని కూడా పట్టించుకోవడం లేదన్నారు. సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చిన్న అనారోగ్యానికైనా వరంగల్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే వంద పడకల హాస్పిటల్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు.

## రాయినిగూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ రామాంజి గౌడ్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 13 :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విలేజిలలో మౌలిక సదుపాయాలు ఉన్నాయని దృష్టిలో పెట్టుకొని మారుమూల గ్రామాలకు రోడ్లు అయితేనేమి ఎస్సీ కమ్యూనిటీ హాల్ అయితేనేమి గ్రంథాలయాలు అయితేనేమి గ్రామపంచాయతీ బిల్డింగులు అయితేనేమి అంగన్వాడిబిల్డింగులు అయితేనేమ విలేజి లల్లో ఏది ప్రాబ్లం ఉందని మంత్రి దృష్టికి తెలియగానేవెంటనే శాంక్షన్ చేసి మారుమూల గ్రామాలలో బిల్డింగులు శాంక్షన్ చేపిస్తున్న అపర భగీరథుడు మన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రాయినిగూడెంలో గ్రామపంచాయతీ బిల్డింగ్ శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ కీత కళ్యాణ్ అలాగే పిఎసిఏ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ మాజీ ఎంపిటిసి బాల్దూరి సందీప్ మాజీ సర్పంచ్లు కడప దేవదానం దోసపాటి స్వరూపాభిక్షం గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు శంభయ్య యూత్ అధ్యక్షుడు గుండు అశోక్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు గుండు లక్ష్మమ్మ గురవయ్య అమరారపు తిమోతి రాజు గుండు ఉషారాణి పిడమర్తి ఈశ్వరమ్మ శ్రీనివాస్ రాచమల్ల శ్రీకాంత్ కాంపాటి రాజు మేకపోతుల రాంబాబు గుండు అంజయ్య బాలయ్య గుండు వెంకన్న గంట లింగయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయండి

● షాద్‌నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ పిలుపు



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 13:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం షాద్‌నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలు జూన్ 14న షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలు, సాధించిన విజయాలు, ఎదురైన సవాళ్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడంతో పాటు వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం చేపట్టాల్సిన ఉద్యమాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని శ్రీను నాయక్ వెల్లడించారు. జిల్లాలోని వ్యవసాయ కార్మికులు, సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు..

# తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆస్పత్రిలో అస్తవ్యస్త వైద్య సేవలు

- వైద్యుల నిర్లక్ష్యంపై ఆరోపణలు.. వృద్ధుడి ఘటనతో మరోసారి వెలుగులోకి సమస్యలు.
- వృద్ధుడికి క్యాథెటర్ వేయడంలో నిర్లక్ష్యమని ఆరోపణలు.
- మంత్రి పొంగులేటికి ఫిర్యాదు.. రంగంలోకి ఉన్నతాధికారులు.
- సోమవారం పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలు.









**తిరుమలాయపాలెం,ప్రజావాణి, జూన్ 13:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ సామాజిక ఆరోగ్య కేంద్రం పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్పత్రిలో 12 మంది వైద్యులు, ఆరుగురు హెడ్ నర్సులు, 26 మంది స్టాఫ్ నర్సులు సహా తగిన సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజలకు ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైద్యులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రైవేట్ ప్రాక్టీస్‌కే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఖమ్మం నుంచి ఆస్పత్రికి వచ్చి కొద్దిసేపు మాత్రమే విధులు నిర్వహించి తిరిగి వెళ్లిపోతున్నారని, దీంతో రోగులకు అవసరమైన సమయంలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆస్పత్రిలో ఎక్స్‌రే, స్కానింగ్ వంటి ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో పాటు పలు రోగ నిర్ధారణ పరీక్షలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య ఇటీవల జరిగిన ఓ ఘటన ఆస్పత్రి పనితీరుపై మరిన్ని ప్రశ్నలు లేవనెత్తుతోంది. మండల కేంద్రానికి చెందిన తూమాటి కాంతయ్య అనే వృద్ధుడు కడుపు నొప్పితో ఆస్పత్రికి వచ్చిన సమయంలో క్యాథెటర్ వేయడంలో నిర్లక్ష్యం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వైద్యులు కాకుండా ఇతర సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందితో వైద్య ప్రక్రియ నిర్వహించడం వల్ల తీవ్ర రక్తస్రావం జరిగి పరిస్థితి విషమించిందని, అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించాల్సి వచ్చిందని వారు తెలిపారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేయగా, ఆయన ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించినట్లు సమాచారం.

ఆస్పత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ కృప ఉషాశ్రీ వివరణ.

బాధితుడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన ప్రాథమిక చికిత్స అందించిన అనంతరమే ఉన్నత స్థాయి ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. వైద్య నిబంధనల మేరకే చర్యలు తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు. జిల్లా కోఆర్డినేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ శనివారం ఆస్పత్రిని సందర్శించి ప్రాథమిక విచారణ నిర్వహించారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపేందుకు కల్లూరు వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్, జనరల్ సర్జన్ డాక్టర్ రమేష్‌ను విచారణ అధికారిగా నియమించినట్లు తెలిపారు. సోమవారం (జూన్ 15) పూర్తిస్థాయి విచారణ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు, బాధిత కుటుంబ సభ్యులను కూడా విచారణకు హాజరు కావాలని సమాచారం పంపినట్లు డాక్టర్ కృప ఉషాశ్రీ వెల్లడించారు.

గతంలో కూడా ఆస్పత్రి పనితీరుపై పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, ప్రస్తుతం జరిగిన ఘటనతో వైద్య సేవల నాణ్యత, వైద్యుల అందుబాటు, ఆస్పత్రి సౌకర్యాలపై మరోసారి చర్చ మొదలైంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను క్లాస్ రూమ్ లను నీటితో కడిగీ బయట చెత్తను తొలగించి పట్టణంలో

- పది పాఠశాలలను శుభ్రం చేయడం జరిగింది
- కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాలగా మార్చినా బండి సంజయ్
- జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో





**జమ్మికుంట జూన్ 13 (ప్రజావాణి)** నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ అన్న సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేయాలనే పిలుపు మేరకు ఈరోజు జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలను క్లాస్ రూమ్ లను నీటితో కడిగి బయట చెత్తను తొలగించి పట్టణంలోని పది పాఠశాలలను శుభ్రం చేయడం జరిగిందని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు తెలిపారు అందులో భాగంగా ప్రతి స్కూల్ కి ఒక ఇంచార్జీ నియమించి స్వచ్ఛా పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా పట్టణ పధాదికారులు బూత్ అధ్యక్షులకు సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, వారిని ప్రోత్సహించేందుకు గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 20 వేల సైకిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు ఈసంవత్సరం ఒకే విడతలో ఇరువై వేల సైకిల్స్ పంపిణీ చేయనున్నట్లు కేంద్ర మంత్రి సంజయ్ అన్న తెలిపారని శుభ్రమైన వాతావరణంలో పిల్లలు చదువుకునే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్ కొలకాని రాజకుమారి గుర్రం కావ్య పరుశురాం తుర్పాటి చందన శంకర్ జీడి మల్లేష్ టంగుటూరి రాజ్ కుమార్ పట్టణ ప్రధానకార్యదర్శులు కైలాసకోటి గణేష్ రాచపల్లి ప్రశాంత్ ఉపాధ్యక్షులు అడువాల శ్రీధర్ కొమ్ము అశోక్ కేస స్వరూప అప్పం మధు కొండ్లే నగేష్ గంగాభవాని ఆకుల పోచయ్య, బూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

● ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల జూన్ 13 (ప్రజా వాణి )** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల ఇందిరా మహిళా డైరీ కార్యవర్గ సమావేశాన్ని అధికారితో కలిసి ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...డైరీ ఆవశ్యకత, నిర్మాణం యజమాని బాధ్యతలు పాల ఉత్పత్తి,పాల మార్కెటింగ్ పై అవగాహన కల్పించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రాథమిక సొసైటీలోనా సభ్యత్వం నమోదు పెంపు,దామెర లో దాదాపు 10 ఎకరాల భూమి కేటాయించామని,తదితర అంశాలపై చర్చించారు. అలాగే ఈ డైరీ ఏర్పాటుకు రాష్ట్ర, యంత్రాంగ కృషి ఎంతో ఉందన్నారు. పరకాల ఎమ్మెల్యేగా గెలిపించిన ఆడబిడ్డల రుణం తీర్చుకునేందుకు పరకాల ఇందిరా మహిళా డైరీ ఏర్పాటుచేస్తున్నామన్నారు. ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకోవాలని ,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. త్వరలో గ్రామాలలలో పాల సేకరణ చేపట్టాలని,సబ్సిడీ ద్వారా గేదెలు కొనుగోలు, దాన,గడ్డి సేకరణ చేపట్టాలని అన్నారు. 5 సంవత్సరాలు నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ తో ఒప్పందం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, మహిళా సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పినపాక పట్టి నగర్ నుండి ఉప్పుసాక వెళ్లే ప్రధాన రహదారి,బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి,...

● సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మరియు ఉప్పుసాక గ్రామ ప్రజల డిమాండ్,..





**బూర్గంపాడుమండలం/ ప్రజావాణి/ప్రతినిధి జూన్13,..** నిత్యం వేలాది మంది ప్రయాణం కొనసాగించే పినపాక పట్టి నగరం నుండి ఉప్పుసాక వెళ్లే ప్రధాన బీటీ రోడ్డు రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ఉప్పుసాక గ్రామ ప్రజలతోటి రాస్తారోకో నిర్వహించడం జరిగిందని బత్తుల వెంకటేశులు అన్నారు. ఉప్పుసాక గ్రామంలో ఐటీడీఏ ద్వారా ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉందన్నారు అందరూ దాదాపుగా 500 మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు అన్నారు. వివిధ పనుల నిమిత్తం అధికారులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. కానీ ఈ రోడ్డు పాడవడం వల్ల అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు సమయానికి చేరుకోలేకపోతున్నారు అని వాపోయారు. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టి ఉప్పుసాక ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ ప్రాంతం గుండా ప్రసవాళ్ళకేళ్లే గర్భిణి స్త్రీలకు ఎంతో ప్రమాదకరమన్నారు. రాత్రి వేళలో వాహనదారులు ప్రయాణిస్తున్న సమయంలోప్రమాదాలకు గురై కొంతమంది కాళ్లు, చేతులు సైతం పోగొట్టుకోవడం జరిగిందన్నారు. ఐటిడిఏ అధికారులు వెంటనే స్పందించాలన్నారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఐటిడిఏ ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రెంటాల తిరుపతయ్య, ధరావత్ రూప్లా, సపవత్ కృష్ణ , బానోతు రాము, ఇస్లావత్ గాంధీ, ధరావత్ రాంబాబు దారావత్ ఫుల్ సింగ్ కొరస తిరుపతయ్య,బొల్లి శ్రీను, రవికుమార్,ఎడమ వెంకటేశ్వర్లు సోడే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# గ్రామ బూత్ గెలిస్తే రాష్ట్రంలో గెలిచినట్టే"

- షాద్‌నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలద చైర్మన్ వీర్లపల్లి శంకర్
- ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి
- డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి కాంగ్రెస్ నాయకుల పిలుపు
- ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయించాలి
- టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి యోగీశ్వర్ రెడ్డి
- షాద్‌నగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఎల్ఎలకు ఓటర్ల జాబితా సవరణపై భారీ అవగాహన శిక్షణ శిబిరం



**షాద్‌నగర్ ప్రజావాణి జూన్ 13 ::**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లకు (బిఎల్ఎలు) అవగాహన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి యోగీశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షురాలు జ్యోత్స్న చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముకలాంటివారని, ప్రజాస్వామ్య పరిరక్షణలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాబోయే ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని సూచించారు. "బూత్‌లో గెలిస్తే రాష్ట్రంలో గెలిచినట్టే" అంటూ శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీ బలాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని, బూత్ స్థాయిలో విజయం సాధిస్తే రాష్ట్ర స్థాయిలో విజయం సాధించినట్టేనని అన్నారు. యువత, మహిళలు, అణగారిన వర్గాలకు చెందిన అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయించేందుకు బిఎల్ఎలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతిపాదిత తొలగింపులను జాగ్రత్తగా పరిశీలించి, ఒక్క నిజమైన ఓటరు పేరు కూడా తొలగించబడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణ సమయంలో అందజేసిన బిఎల్ఎ హ్యాండ్‌బుక్‌ను పూర్తిగా అధ్యయనం చేసి, చట్టపరమైన నిబంధనలు, ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలను అవగాహన చేసుకోవాలని కోరారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతోందని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని నాయకులు సూచించారు. బూత్ స్థాయిలో ఓట్లను కాపాడుకుంటే ప్రజాస్వామ్యాన్ని కూడా కాపాడినట్లేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, చౌదరిగూడ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కొత్తూరు మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, నల్లమోని శ్రీధర్, నందిగామ మండల అధ్యక్షుడు కుమార్ గౌడ్, కొందుర్గు మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, కేశంపేట మండల అధ్యక్షుడు రమేష్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప, బాలరాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, బిఎల్ఎలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎల్లయ్యగూడెంలో జేసీబీతో డ్రైనేజీ క్లీనింగ్.. సర్పంచ్ కనకమల్లు



**చెన్నారావుపేట జూన్ 13 ప్రజావాణి:**చెన్నారావు పేట మండలంలోని ఎల్లయ్యగూడెం గ్రామాభివృద్ధికి సర్పంచ్ జినుకల కనకమల్లు నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా చెత్తాచెదారంతో నిండిపోయి, మురుగు నిలిచిపోయిన సైడ్ డ్రైనేజీ మోరీలను ఆయన ప్రత్యేక చొరవతో శుభ్రం చేయించారు. శనివారం జేసీబీ సహాయంతో డ్రైనేజీలోని పూడికను, వ్యర్థాలను పూర్తిగా తొలగించి మురుగునీటి సమస్యను పరిష్కరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి మార్కండేయ, మధ్యపోయిన వీరస్వామి, ఎదురుబోయిన లక్ష్మణ్, రాయపూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య గూడెం కొత్తగుంట చెరువుకు గండి

- వృధాగా క్రిందికి పోతున్న చెరువు నీరు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- చోద్యం చూస్తున్న అధికారులు
- వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 13** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని మల్లయ్య గూడెం చెరువుకి అలుగు గండికి దగ్గర పక్కనే పెద్ద గండిపడి నీరు మొత్తం వృధాగా క్రిందికి పోవడం జరుగుతుంది ఇది గత ఆరు నెలల నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుందని స్థానిక రైతులు ప్రజలు తెలిపారు ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన చెరువులో నీటిని క్రిందికి వృధాగా పోకుండా ఆ యొక్క గండిని పటిష్టంగా గట్టిగా మరమ్మత్తులు చేయించాలని నేడు వర్షాకాలం కారణంగా భారీ వర్షాలు వచ్చిరి వరదలు వచ్చినప్పుడు మరోసారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకో కోకుండా గెట్టి మరమ్మతులు చేయించాలని స్థానిక రైతులు ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య గూడెం రైతులు గ్రామ ప్రజలు కర్షకులు కార్మికులు కాంగ్రెస్ పార్టీ మూడో వార్డు మెంబర్ బొలిశెట్టి శంకర్ ఐదో వార్డు మెంబర్ బొలిశెట్టి నరేష్, కుమార్, సిక్కుల రాములు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతుల ముంగిటకు 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్'

- ఎరువుల పంపిణీలో పారదర్శకతే లక్ష్యం
- వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్
- షాద్‌నగర్ లో ఎరువుల దుకాణాల తనిఖీ




**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 13:**రైతులు ఎరువుల కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్'ను తీసుకువచ్చిందని రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రాఘవేంద్ర ఫర్టిలైజర్ తదితర షాపులను ఆయన పరిశీలించి తనిఖీ చేశారు. అదేవిధంగా నందిగామ మండలంలో ఆయన వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి ఈ యాప్ పనితీరును, డీలర్ షాపుల వద్ద అమలవుతున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ తనిఖీ చేశారు. నిన్న వ్యవసాయ శాఖ అధికారులతో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్ష సందర్భంగా ప్రస్తావించిన పలు సమస్యలను గుర్తించి అధికారులు మరుసటి రోజు శనివారం రంగంలోకి దిగడం విశేషం. ఈ సందర్భంగా అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. గత డిసెంబర్‌లో రైతులు ఎరువులు కొనుగోలు చేయడానికి గంటల తరబడి క్యూ లైన్లలో పడిగాపులు కాయడం, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయించడం, బలవంతంగా ఇతర వస్తువులను అంటగట్టడం వంటి సమస్యలు అనేకం తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ నూతన సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వివరించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ ఇంటి వద్ద నుంచే సులభంగా ఎరువులను బుక్ చేసుకోవచ్చని, దీనివల్ల సమయం ఆదాతో పాటు పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రాథమికంగా ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో సహా రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సాంకేతిక సమస్యలకు తక్షణ పరిష్కారాలు యాప్ అమలులో వస్తున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు.

ఓటీపీ విధానం

కొనుగోలు సమయంలో కొందరు రైతుల వేలిముద్రలు పడక తలెత్తుతున్న ఇబ్బందులను గమనించి, వెంటనే కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, దీంతో వేలిముద్రల స్థానంలో ఓటీపీ ద్వారా ఎరువులు కొనుగోలు చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చామని వివరించారు.

అదే రోజు కొనుగోలు:

గతంలో యాప్‌లో ఎరువులు బుక్ చేసుకున్న రెండు రోజుల తర్వాత కొనుగోలు చేయాలన్న నిబంధన ఉండేది. కానీ, రైతుల విజ్ఞప్తి మేరకు ఇప్పుడు బుక్ చేసుకున్న రోజే ఎరువులు పొందే వెసులుబాటు కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

యాప్‌లో స్టాక్ కనిపించకపోవడం, వ్యవసాయ విస్తీర్ణం (హెక్టార్లు/ఎకరాలు) నమోదులో వస్తున్న వ్యత్యాసాలు వంటి లోపాలను పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ నిరంతరం పనిచేస్తోందని, డీలర్లు లేదా రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. గ్రామానికో ముగ్గురు వాలంటీర్లు రైతులకు సేవలు అందించేందుకు ప్రతి గ్రామానికి ముగ్గురు 'సాయిల్ హెల్త్ వాలంటీర్ల'ను ప్రభుత్వం నియమించిందని విజయ్ కుమార్ తెలిపారు. వీరు గ్రామాల్లో మట్టి నమూనాలను పరీక్షించి తగిన ఎరువుల వాడకంపై రైతులకు సూచనలు ఇస్తారని, అలాగే స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు లేదా యాప్ వాడకం తెలియని వారికి ఎరువులు బుక్ చేయడంలో ఉచితంగా సహాయపడతారని వివరించారు. పూర్తి స్థాయిలో ఈ యాప్ అందుబాటులోకి వస్తే ఎరువుల కొనుగోలు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి (డాూా) శైలజ, వ్యవసాయ శాఖ ఏడీఎస్‌లు (ూాణూా) సత్యం బాబు, మాధవి, షాద్‌నగర్ ఏడీ రమాదేవితో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇతర ఏడీఎస్‌లు, సిబ్బంది పాల్గొన్నారు..

# బాలవికాస వాటర్ ప్లాంట్ నిర్మాణానికి రూ.10 వేల విరాళం

- శనిగరపు లక్ష్మి కుమారుడు నవీన్ తన తండ్రి కీ.శే. శనిగరపు లింగయ్య స్మారకార్థం రూ.10,000 విరాళంగా



**జమ్మికుంట జూన్ 13 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి గ్రామంలో బాలవికాస వాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు శనిగరపు లక్ష్మి కుమారుడు నవీన్ తన తండ్రి కీ.శే. శనిగరపు లింగయ్య స్మారకార్థం రూ.10,000 విరాళంగా అందజేశారుఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సహకరించిన శనిగరపు కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ పాలకవర్గం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఇలాంటి సహకారం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

# రాఘవేంద్ర కాలనీలో విద్యుత్ స్తంభం కూలి విద్యుత్ సరఫరా నిలిచివేత

- ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- సరఫరా పూర్తిగా నిలిచిపోయింది
- ఈ ఘటనతో కాలనీవాసులు రాత్రంతా చీకటిలో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది
- అధికారులు వెంటనే కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి కరెంట్ సరఫరా అందించాలి



**శేరిలింగంపల్లి,జూన్13(మన సమగ్ర ప్రజావాణి):-**రాఘవేంద్ర కాలనీలో రాఘవేంద్ర స్వామి దేవాలయం సమీపంలో నిన్న రాత్రి అనుకోని ఘటన చోటుచేసుకుంది. ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోవడంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఈ ఘటనతో కాలనీవాసులు రాత్రంతా చీకటిలో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ స్తంభం కూలిపోవడంతో సంబంధిత విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో కాలనీలోని వందలాది కుటుంబాలు విద్యుత్ లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వేసవి వేడి, తాగునీటి సమస్యలు, మొబైల్ ఫోన్ల ఛార్జింగ్ వంటి రోజువారీ అవసరాలు కూడా ప్రభావితమయ్యాయి. రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో భద్రతాపరమైన ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. కాలనీ లోని ప్రజలు ఈ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ,"నిన్న రాత్రి నుంచి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కూలిపోయిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి, కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి"అని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి విద్యుత్ శాఖ అధికారులు అత్యవసర చర్యలు చేపట్టి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు సంబంధిత అధికారులు పరిస్థితిని పర్యవేక్షించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# పెద్దపల్లి టౌన్ ఎస్‌హెచ్‌ఓగా ఎస్‌ఐ కె. నరేష్ బాధ్యతల స్వీకరణ



**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 13:**పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా ఎస్‌ఐ కె. నరేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్‌హెచ్‌ఓకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహిస్తానని ఎస్‌ఐ కె. నరేష్ పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని ఆయన కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టపరమైన సేవలను సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు తాటి చెట్టుపైనుండి క్రింద పడ్డ గీత కార్మికుడు

- గాయపడిన గీత కార్మికుడికి అండగా గ్రామస్తులు.
- తాటి సురేష్‌కు తోడుగా నిలిచిన కల్వచర్ల ప్రజలు.





**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి జూన్ 13**కల్వచర్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాటి సురేష్ విధి నిర్వహణలో భాగంగా తాటి చెట్టు ఎక్కి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే స్థానికులు అప్రమత్తమై సురేష్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టారు. గీత కార్మికులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి తాటి చెట్లు ఎక్కి జీవనం సాగిస్తుంటారని, ఈ ప్రమాదం వారి వృత్తిలో ఉన్న ముప్పును మరోసారి గుర్తు చేసిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. సురేష్ త్వరగా కోలుకోవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు సామాజిక సేవకులు, యువకులు బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారు. కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలవడం కల్వచర్ల గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. తాటి సురేష్ పూర్తి ఆరోగ్యంతో తిరిగి కోలుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని గ్రామస్తులు, స్నేహితులు ఆకాంక్షిస్తున్నారు.

# గుర్రంపల్లి గ్రామంలో రాత్రి కురిసిన బారీ వర్షానికి కూలిన నిరు పేద ఇల్లు

- నీరు పేదకు దక్కని ఇందిరమ్మ. ఇళ్లు పథకం పలుమార్లు అడిగిన ఫలితం శూన్యం..
- తన కుటుంబానికి ఆశ్రయం కల్పించాలి అంటున్న బాధితుడు లింగని వెంకటయ్య..



**షాద్ నగర్ ప్రజా వాణి జూన్ 13:** జిల్లేడు -- చౌదరి గూడెం మండల పరిధిలోని గుర్రం పల్లి గ్రామంలో,, నిన్న రాత్రి కురిసిన అతి భారీ వర్షానికి చాలా గ్రామంలో పేదవారి ఇళ్ళు కూలిన. ఘటనలు కనిపిస్తున్నాయి అయితే ప్రస్తుతం గురంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం తనది.. అతనే లింగని వెంకటయ్య తనకు తన కుటుంబానికి సొంత ఇళ్లు ఇందిరమ్మ పథకంలో మంజూరు చేయాలని చాలా సార్లు గ్రామ. అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు. మొర పెట్టుకున్న వారు తనకు న్యాయం చేయలేదని ఆయన చాలా బాధతో కన్నీరు మున్నీరు. అయ్యారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపించినందున తన కుటుంబం నిలువ నీడ లేకుండా అయ్యిందని తనకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మరియు తన కుటుంబానికి ఆశ్రయం కల్పించాలని మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు తన కుటుంబానికి ఇళ్లు మంజూరు చేయాలని ఆయన మీడియాకు తెలిపారు .....

## జాలపల్లి-తక్కుల్లకుంట బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి



**దూల్మిట, జూన్ 13:** జాలపల్లి గ్రామం నుండి తక్కుల్లకుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మద్దూర్ మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, జాలపల్లి గ్రామ సర్పంచ్ చేట్కూరి కమలాకర్ యాదవ్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాలపల్లి-తక్కుల్లకుంట రోడ్డు అధ్వాన్నంగా మారడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బీటీ రోడ్డుగా అభివృద్ధి చేస్తే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు.

## విద్యుత్ తీగలపై పడిన తాటిచెట్టు



**రాయికల్, జూన్ 12 (ప్రజావాణి)** రాయికల్ పట్టణంలోని భరతమాత విగ్రహం ముందు ఉన్న సందిలో శనివారం ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా విద్యుత్ తీగలపై తాటిచెట్టు పడి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా వీచిన బలమైన గాలులకు రోడ్డు పక్కనే ఉన్న తాటిచెట్టు కూలి విద్యుత్ తీగలపై పడింది. దీంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. స్థానికులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు స్పందించి చెట్టును తొలగించి, విద్యుత్ లైన్లను సరిచేసి సరఫరా పునరుద్ధరించారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి శాయంపేట విద్యార్థిని బాసని అన్విత ఎంపిక



**ప్రజావాణి శాయంపేట:** మండలంలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన బాసని అన్విత ఆర్ జియుకేటి ఎంపికైనట్లు జెడ్పిహెచ్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత తెలిపారు .ప్రభుత్వ పాఠశా లలో 10వ తరగతి వార్షిక పరీక్షల్లో జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన బాసని అన్విత 560 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలో మండల కేంద్రంగా మొదటి స్థానం సాధించింది ప్రభుత్వశీ ప్రకటించిన బాసర త్రిబుల్ ఐటీ ప్రవేశ ఫలితాలలో ఎంపిక కావడం వలన ఉపా ధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## మున్సిపల్ కాంగ్రెస్ నాలుగవవార్డ్ అధ్యక్షులు టెంకురాల కిషోర్ బూత్ అధ్యక్షులు మడిపోజు రాజేష్ ఎన్నిక

- వార్డుప్రత్యేక సమగ్ర సవరణ పై బి ఎల్ ఏ లకు అవగాహనా సదస్సు కార్యక్రమం



**జమ్మికుంట జూన్ 13 ( ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి నాలుగవ వార్డుప్రత్యేక సమగ్ర సవరణ పై బి ఎల్ ఏ లకు అవగాహనా సదస్సు కార్యక్రమం కు జమ్మికుంట మున్సిపల్ కాంగ్రెస్ 4వ వార్డ్ అధ్యక్షులు టెంకురాల కిషోర్ బూత్ అధ్యక్షులు మడిపోజు రాజేష్ కార్యక్రమం లో పాల్గొన్నారు ఇందుకు ముఖ్య అధితులు గా హుజురాబాద్ నియోజవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సూడా ఛైర్మెన్ కోమటరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ పార్లమెంటరీ ఇంచార్జి పాల్గొన్నారు

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**బీర్కూర్ ప్రజావాణి ప్రతినిధి :** తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన వడ్ల రాజు నూతన ఇంటి నిర్మాణం పనులు చేపట్టారు. దీంతో వడ్ల రాజు అద్దె ఇంట్లో ఉంటున్నాడు. పని నిమిత్తం అదే ఇంటికి తాళం వేసి వెళ్లి నిన్న రాత్రి ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉంది. విషయం తెలుసుకున్న వడ్ల రాజు పోలీసులకు సమాచారం అందించారు. బంగారం వెండి నగదు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 3 తులాల బంగారం,13, తులాల వెండి, 1.20 లక్షల నగదు దొంగలించారని బాధితులు తెలిపారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు తక్షణమే సరఫరా చేయాలి: టిపిటిఎఫ్



**ఆళ్లపల్లి, జూన్ 13 (ప్రజావాణి):** నూతన విద్యా సంవత్సరం ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం ఆందోళన కలిగించే విషయమని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు అన్నారు. శనివారం ఆళ్లపల్లిలో విలేకరులతో మాట్లాడిన ఆయనతో పాటు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కొమరం లాలయ్య మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభ్యాసానికి పాఠ్యపుస్తకాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే విద్యార్థుల చేతుల్లో పుస్తకాలు ఉండాల్సి ఉండగా, ఇప్పటికీ సరఫరా పూర్తికాకపోవడం వల్ల బోధన--అభ్యసన ప్రక్రియపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలంటే ముందుగా అవసరమైన పాఠ్యపుస్తకాలను సమయానికి అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠ్యపుస్తకాల సరఫరాలో జాప్యాన్ని నివారించి, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వెంటనే పూర్తి స్థాయిలో పుస్తకాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలంటే విద్యార్థుల ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

# పూసల కులానికి డీఎన్‌టీ హోదా: దశాబ్దాల పోరాటానికి ఫలితం

- ప్రభుత్వ నిర్ణయంపై సంబరాలు నిర్వహించిన పూసల సంఘం నాయకులు
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 13** తెలంగాణ రాష్ట్రంలోని సంచార జాతుల సంక్షేమ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచే నిర్ణయంగా పూసల కులాన్ని 'డీనోటిఫైడ్ నోమాడిక్ ట్రైబ్స్' (డీఎన్‌టీ) జాబితాలో చేర్చడాన్ని పూసల సంఘం నాయకులు అభివర్ణించారు. ఈ నిర్ణయంతో దశాబ్దాలుగా సామాజిక గుర్తింపు కోసం ఎదురుచూస్తున్న పూసల కులానికి న్యాయం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పూసల సంఘం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుడ్ల సమ్మయ్య మాట్లాడుతూ, సుమారు 150 ఏళ్లుగా సరైన సామాజిక గుర్తింపు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న సంచార జాతులకు ఈ నిర్ణయం గొప్ప ఊరటనిస్తుందని అన్నారు. తమ హక్కుల సాధనలో ఇది చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. జనవరి 30, 2026న బీసీ కమిషన్ నిర్వహించిన సమగ్ర అధ్యయనం అనంతరం పూసల కులంతో పాటు 51 కులాలను డీఎన్‌టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి సిఫారసు చేసిందని తెలిపారు. అనంతరం మే 4న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఇకపై సంచార జాతుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి మరింత అవకాశం కలుగుతుందని, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుడ్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు పొదిల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు పట్టెం నరసయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి ప్రశాంత్, కోశాధికారి జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చేని కేశవులు, పట్టణ సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి శ్రీనివాస్, కోనేటి శ్రీనివాస్, గుడ్ల దుర్గేశం, నాగిశెట్టి నాగేష్, గుడ్ల శ్రీనివాస్, ముద్రకోల తిరుపతి, ముద్రకోల రమేష్, చేని సాయి తదితరులు పాల్గొన్నారు

# సంచలనం కలిగించిన ప్రజావాణి వార్త కథనం..

- కాంట్రాక్టర్ పాలకవర్గం ఆపసోపాలు
- చేపల వేటకు ప్రయత్నం అడ్డుకున్న మత్స్యకారులు
- చెరువు మాదారం సొసైటీలో తొవ్వినకొద్ది అక్రమాలు ఎన్నో..?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...2






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం మత్స్య సొసైటీలో సభ్యుల నిరసన కొనసాగుతోంది. ప్రధానంగా నామమాత్రపు నగదును గతంలో అందించి సుమారు కోటిన్నర రూపాయల మేర ఉన్న మత్స్య సంపదను కొల్లగొట్టేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. గతంలో ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాలకు చెందిన కొందరు చనిపోవడంతో వారసత్వ సభ్యత్వాలు కల్పనకు కూడా ఆటంకాలు సృష్టిస్తున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. కొందరివి సభ్యత్వాలు బ్లాక్ లో పెట్టి ఎటువంటి నగదు చేపలు కూడా ఇవ్వటం లేదని మరికొందరు ఆరోపిస్తున్నారు. కాగా అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా జిల్లా మత్స్య శాఖ కార్యాలయం నిలిచిందని చెరువు మాదారం రాజారాంపేట రాయి గూడెం మత్స్యకారులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లలను సద్వినియోగం చేసుకొని కొందరు కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తి మత్స్య సంపదను దోపిడీ చేసేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. శనివారం చెరువు మాదారం పెద్ద చెరువులో చేపల వేట కొనసాగించేందుకు పల్లె కారులను రప్పించిన పాలకవర్గంలోని కొందరు కాంట్రాక్టర్ లు మత్స్యకారుల నుండి వ్యతిరేకత రావటంతో వెనకడుగు వేసినట్లు తెలిసింది. మత్స్యకారుల సమస్యలపై మన ప్రజావాణి తెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనానికి విశేష స్పందన వ్యక్తం అయింది.. కాగా పాలకవర్గంలోని కొందరు కాంట్రాక్టర్ శనివారం చర్చలు సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. గతంలో ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నటువంటి కొందరు అనేక కారణాల వలన మరణించడంతో కుటుంబ సభ్యులకు సైతం వారసత్వ సభ్యత్వాలు నగదు ఇతర సంక్షేమ పథకాలు అందించకుండా మొండిచేయి చూపిస్తున్నారని బాధిత మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బెస్త ముదిరాజ్ సామాజిక వర్గాలకు వారసత్వ సభ్యత్వాలు అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా అధ్యక్షుడు పాలకవర్గం చర్యలు తీసుకుపోకపోవటం విశేషం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మత్స్యశాఖసహాయ సంచాలకులు ప్రభుత్వం స్పందించి చెరువు మాదారం మత్స్య సొసైటీ సభ్యులకు న్యాయం చేయాలని పలువురు మత్స్యకారులు స్థానికులు కోరుతున్నారు.

ఇంతకీ బ్లాక్ లో పెట్టిన అధికారి నా అధ్యక్షుడా..? జిల్లాలో చెరువు మాదారం చెరువుకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయా..? అందుబాటులోకి రాని మత్స్య శాఖ సహాయ సంచాలకులు.. రేపటి కథనం 3లో వేచి చూడండి...!

# బిస్లరీ యాజమాన్యం నిరంకుశ వైఖరి వీడాలి: సీఐటీయూ

- అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి -- బీరం మల్లేశం
- మూడో రోజుకు చేరిన కార్మికుల సమ్మె
- కార్మికుల పోరాటానికి జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక





**పటాన్చెరు ,జూన్13 (ప్రజావాణి) :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న బిస్లరీ ఇంటర్నేషనల్ పరిశ్రమలో కొనసాగుతున్న కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొంటున్న కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ, అంతర్జాతీయ బ్రాండ్‌గా పేరుగాంచిన బిస్లరీ సంస్థ కార్మికులకు చట్టబద్ధంగా లభించాల్సిన హక్కులు, సౌకర్యాలను కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

కార్మికులు చట్టబద్ధంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్నారనే కారణంతో యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తూ పలువురు కార్మికులను విధుల నుంచి తొలగించిందని ఆరోపించారు. ఇది కార్మిక వ్యతిరేక చర్య మాత్రమే కాకుండా కార్మిక చట్టాలకు విరుద్ధమని పేర్కొన్నారు. గత ఎనిమిది నెలలుగా తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని శాంతియుతంగా, చట్టబద్ధంగా ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ యాజమాన్యం స్పందించలేదని అన్నారు. అంతేకాకుండా కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ, బెదిరింపులకు దిగుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా బిస్లరీ యాజమాన్యం స్పందించి అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బిస్లరీ కార్మికుల పోరాటాన్ని జిల్లా వ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటానికి సీఐటీయూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ, కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన కార్మిక శాఖ అధికారులు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్మికులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రాజు పాల్గొన్నారు.

బిస్లరీ కార్మికుల సమ్మెకు వివిధ కార్మిక సంఘాల మద్దతు

బిస్లరీ కార్మికుల సమ్మెకు పలు కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్, యూబీ నైజాం జనరల్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, కిర్బీ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ తలారి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ శ్యాంబాబు, పార్లే ఆగ్రో జనరల్ సెక్రటరీ సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంశెట్టిపల్లి గ్రామంలో పిల్లలకు క్రికెట్ కిట్టు అందజేత.



**నస్రుల్లాబాద్ జూన్ 13 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో కంశెట్టిపల్లి గ్రామం పిల్లలకు చైతన్య పరి చేసినందుకు శనివారం రోజున సామాజిక సేవాకర్త ఎన్ఆర్ఐ కోనేరి చారిటబుల్ ట్రస్ట్ శశాంక్ చిన్న పిల్లలకు క్రికెట్ కిట్టు ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ నెంబర్ సున్నం సాయిలు మాట్లాడుతూ పిల్లలు క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. క్రీడాలు మానసి కుల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ సున్నం సాయిలు. అలపాటి హరికృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణంరాజు,పిల్లలు పాల్గొన్నారు.

## యోగా సాధనతో ఆరోగ్యవంతమైన జీవనం

- మహిళలు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక తరగతులు.





**సిరిసిల్ల /ప్రజావాణి** అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా నిర్వహిస్తున్న రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయుష్ ఆరోగ్య మందిర్ యునాని డిస్పెన్సరీలో ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ నస్రిన్ ఆధ్వర్యంలో యోగా శిక్షకులు బి. శ్రీనివాస్, టి. స్వప్న మహిళలు, సీనియర్ సిటిజన్లకు యోగా శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు, పాలు వంటి పోషకాహారాన్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం తిరుపతి, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఆశా వర్కర్లు, మహిళలు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం  చిన్నారులను రక్షించిన స్కోప్ సంస్థ, జిల్లా యంత్రాంగం పోలీసులు”.

**హైదరాబాద్ :**
ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్), జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారుల సహకారంతో నిర్వహించిన సంయుక్త తనిఖీ, అమలు చర్యల ద్వారా బాల కార్మికత్వంలో ఉన్న ఆరు మంది చిన్నారులను విజయవంతంగా రక్షించింది. ఈ రక్షణ చర్య ప్రభుత్వం జూన్ నెలను లి“బాల కార్మిక వ్యతిరేక కార్యాచరణ మాసం”లిగా నిర్వహిస్తున్న నేపథ్యంలో చేపట్టబడింది. బాల కార్మికత్వంలో ఉన్న పిల్లలను గుర్తించడం, రక్షించడం, పునరావాసం కల్పించడం, బాలల అక్రమ రవాణాను నిరోధించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. రక్షించబడిన చిన్నారులు 10 నుండి 17 సంవత్సరాల మధ్య వయస్సు కలవారు. వీరు వివిధ వాణిజ్య సంస్థల్లో పని చేస్తూ, వారి శారీరక, మానసిక, విద్యా అభివృద్ధికి హానికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. ప్రాథమిక విచారణలో వీరు అధిక పని గంటలు, తగిన వేతనం లేకపోవడం, ప్రమాదకరమైన పని వాతావరణంలో పనిచేస్తున్నట్లు వెల్లడైంది. రక్షణ అనంతరం సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి. అదేవిధంగా, పిల్లలకు పునరావాసం, విద్యలో తిరిగి చేర్పించడం, చట్టం ప్రకారం లభించే పరిహారం, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించే చర్యలు చేపట్టబడ్డాయి. రక్షణ కార్యక్రమాలతో పాటు, స్కోప్ సంస్థ వివిధ గ్రామాలు, సమాజాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువజనులు పాల్గొని బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మికత్వం, బాలల అక్రమ రవాణా నివారణపై చైతన్యం






పొందారు. ఈ సందర్భంగా స్కోప్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బండి సాయన్న మాట్లాడుతూ:“బాల కార్మికత్వం నుంచి రక్షించబడిన ప్రతి చిన్నారి తన విద్య, భద్రత, గౌరవప్రదమైన జీవన హక్కులను తిరిగి పొందుతున్నాడు. బాల కార్మికత్వం పిల్లల బాల్యాన్ని, భవిష్యత్తును దోచుకుంటుంది. ఏ చిన్నారి పనిస్థలంలో కాకుండా పాఠశాలలో ఉండాలి. బాల కార్మికత్వం నివారణ, బాలల అక్రమ రవాణా నిర్మూలన, రక్షించబడిన ప్రతి చిన్నారికి రక్షణ, పునరావాసం, మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు ప్రభుత్వ శాఖలు, చట్ట అమలు సంస్థలతో కలిసి నిరంతరం పనిచేస్తాము.” అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జూన్ నెలను బాల కార్మిక వ్యతిరేక కార్యాచరణ మాసంగా నిర్వహిస్తున్నారు. బాలల అక్రమ రవాణా, బాల కార్మికత్వం మధ్య ఉన్న బలమైన సంబంధాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా తనిఖీలు, రక్షణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు, అక్రమ రవాణా నిరోధక కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తున్నాయి. స్కోప్ సంస్థ, దేశంలోనే అతిపెద్ద బాలల పరిరక్షణ నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) భాగస్వామ్య సంస్థగా పనిచేస్తోంది. 250కి పైగా భాగస్వామ్య సంస్థలతో కూడిన ఈ నెట్వర్క్ సమాచార భాగస్వామ్యం, రాష్ట్రాల మధ్య సమన్వయం ద్వారా బాలల అక్రమ రవాణా కేసులను గుర్తించి, పిల్లలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఏప్రిల్ 2023 నుండి మార్చి 2026 వరకు జేఆర్సీ నెట్వర్క్ భాగస్వామ్య సంస్థలు దేశవ్యాప్తంగా 1,45,000 మందికి పైగా పిల్లలను అక్రమ రవాణా నుంచి రక్షించాయి, వీరిలో ఎక్కువ మంది బాల కార్మికత్వంలోకి నెట్టబడిన వారే.

**ముఖ్యాంశాలు:**

- **బాల కార్మికత్వం నుంచి 6 మంది చిన్నారుల రక్షణ**
- **స్కోప్ సంస్థ, జిల్లా యంత్రాంగం,  పోలీసుల సంయుక్త చర్య**
- **నిందితులపై చట్టపరమైన చర్యల ప్రారంభం**
- **పిల్లల పునరావాసం,  విద్యలో తిరిగి చేర్పించే ప్రక్రియ కొనసాగింపు**
- **జిల్లాల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాల నిర్వహణ**
- **బాలల అక్రమ రవాణా,  బాల కార్మికత్వంపై మరింత కట్టుదిట్టమైన నిఘా.**

# వార్డ్ లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించిన స్థానిక కౌన్సిలర్ విభూది మహేశ్వరి

**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**9వ వార్డ్ బోనమ్మ తాండ స్కూలు రోడ్డు దగ్గర రోడ్డుపై మురికి నీరు పారుతుందని స్థానికులు కోరగా సమస్యను గుర్తించిన 9వ వార్డు కౌన్సిలర్ విభూతి మహేశ్వరి మున్సిపల్ చైర్ పర్సన్ కి కమిషనర్ కి స్కూల్ పిల్లలకు చాలా ఇబ్బందికరంగా ఉంది అని స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ అధికారులకు జె సి బి పంపవలసిందిగా కోరగా వెంటనే స్పందించి





పంపడం జరిగింది మొత్తం శుభ్రం చేసి కాలువను తీయించి రోడ్డుపై మట్టి మట్టి వేసి రోడ్డును శుభ్రం చేయడం జరిగింది  అలాగే కాలనీలో ప్రధాన రోడ్డు ఇరువైపులా మోరి అనుకోని ఉన్న చెట్లపొదలను తొలగించడం జరిగింది దీనికిగాను కాలనీ ప్రజలు .సంతోషిస్తున్నాం ఇలాంటి సేవలు వాడిలో మరిన్ని నిర్వహించి వార్డ్ పరిశుభ్రంగా ఉంచి ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చూసే బాధ్యత తీసుకోవాలని కోరుతూ పనిచేసే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి  సహాయ సహకారాలుతో స్థానిక కౌన్సిలర్ విభూతి మహేశ్వరి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల  జనార్ధన్ 8వ వార్డు మాజీ కౌన్సిలర్  విభూతి నారాయణ  కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంజీ నాయక్  వార్డు ఆఫీసర్ బాలకృష్ణ పాల్గొనడం జరిగింది

# నేత్రదాత కీ.శే. గుండా సురేందర్ సంస్మరణ సభ నిర్వహణ

**నేత్రదానం ద్వారా ఇద్దరికి వెలుగు ప్రసాదించిన మహోన్నత వ్యక్తి**

**(జమ్మికుంట,** జమ్మికుంట పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలో శనివారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత కీ.శే. గుండా సురేందర్ (56) గారి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో వారి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని సురేందర్ గారికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, వడదెబ్బతో మరణించిన గుండా సురేందర్ గారి నేత్రాలను దానం చేయడం ద్వారా ఇద్దరు దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు వెలుగు ప్రసాదించారని కొనియాడారు. ఆయన చేసిన నేత్రదానం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అనంతరం మచ్చగిరి నరహరి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానం, అవయవదానం, శరీరదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, మరింత మంది ఈ మహోన్నత సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సురేందర్ గారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందనలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ముస్త్యాల జగదీశ్వర్, చిదురాల శ్రీనివాస్, వంగల రమేష్, మద్దెర్ల సారంగపాణి, ఒల్లాల బాపుశెట్టి, రావికంటి రవీందర్ తదితరులు, యోగా సభ్యులు పాల్గొన్నారు. “మరణానంతరం కూడా మరో జీవితానికి వెలుగు నింపేది నేత్రదానమే” అని వక్తలు పేర్కొన్నారు.

# బీర్కూర్ లో దొంగల హల్ చల్.



**బీర్కూరు ప్రజావాణి ప్రతినిధి:** బీర్కూర్ లో దొంగల హల్ చల్. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీర్కూర్?కు చెందిన వడ్ల రాజు కొత్త ఇంటి నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో ప్రస్తుతం కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నాడు. అయితే తన పాత ఇంటికి తాళం వేసి ఉంచాడు. గురువారం రాత్రి ఆలస్యంగా ఇంటి వద్దకు వెళ్లిన రాజు ఇంటి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టబడి ఉండడాన్ని గమనించాడు. అనుమానం రావడంతో లోపలికి వెళ్లి పరిశీలించగా ఇంట్లోని సామన్లు చిందరవందరగా పడి ఉండడంతో పాటు బీరువా తెరిచి ఉండడం కనిపించింది. బీరువాలో భద్రపర్చిన సుమారు 3 తులాల బంగారు ఆభరణాలు, 13 తులాల వెండి ఆభరణాలు, రూ. 1.20 లక్షల నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. దొంగలు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. సంఘటనా స్థలం వద్ద ఆధారాలను సేకరించి పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాష్ట్రంలోని ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**- ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్**

**(సిద్దిపేట :**
రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, శాఖల వారీగా ఖాళీల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్‌కు ఎఐవైఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉండటంతో నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. ఖాళీలపై పూర్తి వివరాలను



వెల్లడించి, టీజీపీఎస్సీ ద్వారా నియామక క్యాలెండర్ ప్రకటించి పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారు. అలాగే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలకు బదులుగా శాశ్వత నియామకాలు చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల్లో ఖాళీలను భర్తీ చేసి విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంతయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బిచ్చాల శ్రీనివాస్, ఎండీ అయూబ్, దండుగుల రాజు, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్  లైన్ మెన్ విద్యుత్ షాక్ తో మృతి



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి ప్రతినిధి జూన్ :13** సంగారెడ్డి మండలం ఇరిగిపల్లి గ్రామానికి చెందిన  ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో చేస్తున్నటువంటి  రంజిత్ S /0 రవి వయస్సు 34 అనే వ్యక్తి తను పనిచేస్తున్నటువంటి ఏరియాలో వర్షం కారణంగా లైట్ రాకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి చూడడానికి వెళ్లినటువంటి అక్కడ ఆ ఏరియాలో వర్షం పడి నీళ్లు నిలవడంతో ట్రాన్స్ఫార్మర్ దగ్గర కాలుజారి  ట్రాన్స్ఫార్మర్ తీగను పట్టుకోవడంతో  షార్ట్ సర్క్యూట్ కావడంతో అక్కడికక్కడే పడిపోవడంతో జరిగింది  అక్కడున్నటువంటి గ్రామస్తులు విషయం తెలుసుకొని  వెంటనే సంగారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోవడం జరిగింది

# ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్, నూతన పీఆర్సీ వెంటనే అమలు చేయాలి

**- చందుపట్ల జనార్ధన్**

**హుజూరాబాద్ :**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ (ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్) నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. స్థానిక హుజూరాబాద్‌లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ యూనిట్ అధ్యక్షుడు ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి సంబంధించి స్పష్టమైన విధివిధానాలు లేకుండానే ముందస్తు మినహాయింపులు చేపట్టడం సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. సంబంధిత ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే ఈహెచ్ఎస్ అమలుకు సంబంధించిన మినహాయింపులు కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. జేఏసీతో జరిగిన చర్చల్లో నెల రోజుల్లో పీఆర్సీ నివేదిక తెప్పించి అమలు చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పీఆర్సీ నివేదికను వెంటనే విడుదల చేసి, జూలై 2023 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయడంతో



పాటు, పెన్షనర్ల బిల్లులు, ఇతర బకాయిలకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో టా ప్ర హుజూరాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, కార్యవర్గ సభ్యులు బొంగోని వెంకటయ్య, తాటిపాముల కనకయ్య, దొంత హరికిషన్, గూడూరి స్వామిరెడ్డి, గాజర్ల బుచ్చిరాజం, శబ్ద ప్రకాష్, నల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఓ సుకుమారి... టీజర్ విడుదల

తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్‌దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి కథానాయకుడిగా పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్‌గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు.

# 'మెగా158' సెట్స్‌లో సందడి..

## నటి నివేదా పేతురాజ్ కోసం కేక్ కటింగ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, యువ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం చవీవస్త్రు158. ఈ సినిమా సెట్స్‌లో నటి నివేదా పేతురాజ్‌కు చిత్ర యూనిట్ ఒక స్పెషల్ సర్ప్రైజ్ ఇచ్చింది. నివేదా సినీ రంగంలోకి అడుగుపెట్టి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె కోసం ప్రత్యేకంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అభినందనలు తెలిపింది. ఈ వేడుకకు సంబంధించిన వీడియోను నివేదా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. అందులో ఆమె సహనటి అనస్వర రాజన్‌తో పాటు ఇతర చిత్ర బృంద సభ్యులకు కేక్ తినిపిస్తూ కనిపించారు.

'ఒరు నాల్ కూతు' అనే తమిళ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన నివేదా పేతురాజ్, దశాబ్ద కాలంగా తన కెరీర్‌లో విజయవంతంగా కొనసాగుతున్నారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని 'మెగా158' టీం ఆమెను గౌరవించడం విశేషం. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలక షెడ్యూల్ తమిళనాడులోని పొల్లాచ్చిలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ఇతర ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించినట్టు దర్శకుడు బాబీ కొల్లి తెలిపారు.



'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో చవీవస్త్రు158పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో యువ నటి అనస్వర రాజన్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా కోసం మెగాస్టార్ చిరంజీవి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వీడియోను ఇటీవలే విడుదల చేసిన సంగతి తెలిసిందే.

ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్', 'డాకు మహారాజ్' వంటి చిత్రాలకు పనిచేసిన విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. కొల్ల అవినాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆంటోనీ రూబెన్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.





# వందే భారత్‌లో ప్రయాణం..

## ఎమోషనల్ అయిన సోనూ సూద్

ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్ ఇటీవల వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా భారతీయ రైల్వే సాధించిన ప్రగతిని ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా తన అనుభవాలను పంచుకున్నారు.ప్రస్తుతం వందే భారత్ రైలులో ప్రయాణిస్తున్నానని పేర్కొన్న సోనూ సూద్, దేశంలోని రైల్వే వ్యవస్థ ఇంతగా అభివృద్ధి చెందడం గర్వకారణమని అన్నారు. రైలులోని ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన ఆహారం, సిబ్బంది ప్రవర్తన, ప్రయాణికులకు అందిస్తున్న సేవలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ ప్రయాణం తన మొదటి రైలు ప్రయాణాన్ని గుర్తు చేసిందని ఆయన చెప్పారు. నాగ్‌పూర్‌లో చదువు పూర్తి చేసిన తర్వాత నటుడు కావాలనే కలతో ముంబైకి వెళ్లిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో రైళ్లలో రిజర్వేషన్ కూడా దొరకక, పొడవాటి కంప్యూటర్ పేపర్లను మడతపెట్టి జనరల్ బోగీల్లో ప్రయాణించేవాళ్లమని తెలిపారు. రాత్రిళ్లు పడుకోవడానికి చోటు లేక రైలు టాయిలెట్‌ల దగ్గర నేలపై పేపర్లు పరుచుకుని నిద్రించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. అప్పటికీ, ఇప్పటికీ ఎంతో మార్పు వచ్చిందని, వందే భారత్ వంటి అత్యాధునిక రైళ్లను నడిపే స్థాయికి భారతీయ రైల్వే చేరుకోవడం గొప్ప విషయమని సోనూ సూద్ కొనియాడారు.

# హిట్ అండ్ రన్ ..క్రైమ్ థ్రిల్లర్


సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈ సినిమాను సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సంజయ్ రావ్ పాత్ర, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. 'హిట్ అండ్ రన్' కాన్సెప్ట్ తెలిసేలా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ 'హిట్ అండ్ రన్' సినిమాలోని హీరోయిన్ పాత్రకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. నటాషా సింగ్ ఈ సినిమాలో రిపోర్టర్ సాక్షి అనే పాత్రలో కనిపించనున్నారు. పోస్టర్‌లో కనిపిస్తున్న కారు, వెనకాల ఉన్న డీటైల్స్ అన్నీ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. ఇక హీరోయిన్ లుక్ కూడా చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. త్వరలోనే మేకర్స్ 'హిట్ అండ్ రన్' టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేయనున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే... ఇప్పటికే మోడల్‌గా రాణిస్తూ, పలు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్న నటాషా సింగ్ తెలుగులో 'హైలెస్సో' మూవీలోనూ యాక్ట్ చేస్తోంది. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో నటాషాతో పాటు నక్ష శరణ్ హీరోయిన్ నటిస్తోంది. అలానే అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తోంది. 'హైలెస్సో' మూవీ తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల కానుంది. 'హిట్ అండ్ రన్, హైలెస్సో' చిత్రాలతో నటాషా ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.




# కలెక్షన్లలో దూసుకెళ్తున్న పెద్ది

## ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన 'పెద్ది' తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో 'పెద్ది' రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'పెద్ది' త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.




# హాలీవుడ్‌లో మైఖేల్ మూవీ చరిత్ర

## సుమారు రూ. 8,673 కోట్ల భారీ వసూళ్లు

పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టిచింది. ఇప్పటివరకు మ్యూజిక్ బయోపిక్ చిత్రాలలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఉన్న 'బోహేమియన్ రాప్సోడి' రికార్డును ఈ చిత్రం తాజాగా దాటేసింది. హాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం, 'మైఖేల్' సినిమా ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 911.9 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,673 కోట్లు) భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో గతంలో 910.9 మిలియన్ డాలర్ల లైఫ్‌టైమ్ కలెక్షన్లతో అగ్రస్థానంలో ఉన్న 'బోహేమియన్ రాప్సోడి'ని ఇది వెనక్కి నెట్టి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మరోవైపు 2022లో వచ్చిన ఎల్విస్ ప్రెస్లీ బయోపిక్ 'ఎల్విస్' రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలు కొట్టింది. ఈ సినిమాకు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వం వహించగా.. జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్‌లో నటించాడు. ఈ చిత్రం ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రెంటల్ విధానంలో స్ట్రీమింగ్ అవుతుంది.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com